శ్రీ ర స్తు.

శ్రీ కృష్ణపరబ్రహ్మణే నమః.

భీమసేన విలాసము.

యక్షగానము.



ఇది,


వేస్టువార్డు అండు కంపెని వారిచే

అమెరికన్ డైమండు ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

చెన్నపట్టణము.

1936.



శ్రీ కురుమూర్తి వేంకటేశాయ నమః.

శ్రీ సుందరగిరి పరమేశాయ నమః.

భీమసేనవిలాసం - యక్షగానము.

క॥ శ్రీలాలిత నవమౌక్తిక । మాలాయుతకలిత శ్రీరమాయుతవక్షా ।
చాల ప్రార్థించెదయిల । వేలుపు కురుమూర్తి శరణ వేంకటరమణా॥

దరువు॥ శ్రీరామారమణీమనోహరాసింధుగంభీర - పారావారాభక్త లోకోపకార॥ శ్రీ॥ కామితఫలదాయకాగౌరీశసఖ - సామజాధిప పోషకా సద్గుణానే॥ శ్రీ॥ ద్రౌపతిమానాభిరక్షా దైవద్యుతాక్షా - పాపారాక్షస శిక్షాపాలితాపాండవపక్షా॥ శ్రీ॥ సురముని పూజితాచరణా సుందార - భరణాకురుమూర్తి వేంకటారమణా గురుతరాకరుణా॥ శ్రీ॥



వినాయక స్తుతి.

దరువు.

శ్రీగిరిజావరపుత్రా శృంగారచారిత్ర - భోగీవేష్టితగాత్ర బుధసంస్తుత పాత్ర॥ శ్రీ॥ రవికోటినిభ తేజ రమణీయపాదాంభోజ - నతజనకల్పక భూజా ఘనవిఘ్న రాజా॥ శ్రీ॥ అఖిలాగమనిర్ణిత ప్రకటావిద్యా ప్రదాతఅఖిలా లోక ఖ్యాతి ఆదిగణనాథా॥ శ్రీ॥ గురుతరశ్రీకురుమూర్తి గిరిసుకందరవతిః - హరి ఘసుతశరణార్థి తరిపాలికమూర్తి॥ శ్రీగిరి॥

భీమసేనవిలాసము,



సరస్వతీ స్తుతి.

దర్వు.

దేవిభారతీవాగ్దేవివినుసతీ - తాపకపదసేవనొసగి బ్రోవవెకరుణా మతీ॥ దేవి॥ విమలకమలసదృశ పాణిసుమనో సుతగుణశ్రేణీ - అమితఅమిత గేయవీణాసరణీరణిమమ దేహిసుప్రపాణి॥ దేవి॥ పలుకులందు నమృతబిందు లొలుకగవర మొసగుమందు - చెలువలరగ ప్రకృతమందు దలచితినే ముందుముందూ॥ దేవి॥ స్థిరతరమగుకురుమతి భూధరనిలయుని వరతనూ జుని - తరుణీమణికరుణించవె సురుచిరమగువాక్యశ్రేణి॥ దే॥

శక్తి స్తుతి.

దర్వు.

హిమగిరివరజాతా - హేమాత హిమ॥ ప॥ సుమనస్తోత్రితను గుణోపేత - మమాభీష్టఫలదాత మహితవిఖ్యాత॥ హి॥ ఘననిభవేణికంజ సుపాణి - వినమితమునిశ్రేణివినుతగీర్వాణి॥ హి॥ స్థిరశుభకారిశ్రితమనో హారి - కురుమతిహరిసోదరీ కుజనవిదారి॥ హిమ॥

సభాకైవారం.

శ్రీమద్రమారమణీ మనోహరునిజాంబూనదాంబరధారుని శంఖచక్రగధా సందక ధారుని చతుర్భుజుని శ్రీకురుమూర్తి వెంకటేశ్వరుని పదపంకజంబుల నిరంతర ధ్యానమానసుండైన శ్రీమంతు మహారాజాధిరాజ ముక్కరనహ్వాయి సోమభూపాల్ రావు బలవంతుబహద్దరుగారి అర్ధాంగియై దేశాయి వెంకటలక్ష్మాంబావరగర్భోద్భవుండైన శ్రీమంతురాజాముక్కరవంశక్షీరపారావారుం డైన శ్రీసీతారామాభూపాల్ గారి ఆశ్రితుండనై నేను విద్వజ్జనసమూహం బుల శిరసావహించి శ్రీ మహాభారతంబునంగల విరాటపర్వంబు యక్షగానం

బొనర్చి శ్రీకురుమూర్తి వెంకటేశ్వరునికి సమర్పణంబు సేయం బూనినాడ చిత్తగించ వలసినది.

మాటలు. శ్రీమతు వనపర్తిసమస్తానం యిలాకాలోచేరిన రామకృష్ణాపురగ్రామనివాసుడగు శివపూజా ధురంధరుడైన వావిళ్ళవంశ పయః పారావార రాకాసుధాకరుం డైన బుక్క లక్ష్మయ్య హకీము కుమారుండగు సిద్ధాంతి అచ్చు వేయించిన గ్రంధాలవివరం: భీమసేనవిలాసము, తారాశశాంక నాటకము, తమ్మాజి పేట హరిశ్చంద్ర నాటకము, మన్నెంకొండ హనుమద్దాసుచరిత్రము ద్విపద వాక్యము, యిన్ని గ్రంధములు స్వంత ద్రవ్యం ఖర్చు చేసి వేయించినవి, తెలియవలసినది.

ద్విపద.

శ్రీకర వనపర్తి సీమలోపలను - ప్రాకటమ్మైమించె రామకృష్ణాఖ్య -
పురమున వెలసె విభూతిచెన్నొంది - శిరికాటపట్టమ్యై చెలువొప్పునిలను -
తత్పురవాసుడై దనరె వావిళ్ళ - కులపావనుఁడగు గుణగణ యుతుడు -
లలిత లక్ష్మయ్య సాధ్వి రామాంబ - గర్భపావను డగుఘన ధురీణుండు -
మర్భరకలుష సందర్భ వారుండు - విమల పంచాక్షరి వేదాంతినామ -
సుమతుల కన్నమై సొంపొందు బలుడు - దానరాధేయుండు దాక్షిణ్య
యుతుడు - మహిని సిద్ధాంతినా మహితుండు దనరు- లలినొప్పు భీమవిలా
సంబునచ్చు - కూర్పించె కీర్తిచే నేర్పొప్పగాను - కార్పణ్యములు లేనికవి
జనులెల్ల - మెచ్చుచునుండ నిమ్మేదినియందు - సచ్చరిత్రు డని సరసాత్మ
లెన్న - ప్రవిమల కురుమూర్తి పరమాత్మ కృపనూ॥

దరువు.

జనమేజయూన కిట్లనియె వైశంపాయనుడుమునివరుడు తనమదిని ఘన మోద మొప్ప॥ సారది అజ్ఞాతవాసమునందు విరటుని పురమందు ద్రౌపతితరుణీ మణికొరకై॥ గురిమీరగా సాముగరడిలో భీముడూ తెరవరూపము నబురుగొనియెకీచకుని॥ పరిపూర్తిగా జెప్పతరముగా దెవ్వరికని కురుమూర్తి వెంకటేశ్వరునకే తెలుసుర॥

మాటలు. అనిన వైశంపాయనునికి జనమేజయుం డిట్లనియె. మునీంద్రా నీ మృధుమధుర భాషణంబులు వినగోరెద, సవిస్తరముగా దెలుపుమనిన వైశంపాయనుం డిట్లనియె.

కథా ప్రారంభము.

క॥ వేడుకతోడుత కౌరవు । లాడిరి జూదములు నప్పు డవనీ స్థలముఁ ।
వోడిరి పాండవు లేవురు । పోడిమిచెడి సతియుదాము పోయి రడవికిఁ॥

దరువు.

కోరికౌరవాపాండవులూ - ఆడిరి జూదములూ - మీారి కట్టిదిపణములూ వేలులక్షాలు॥ కోరి॥

వర్ణన.

యాకౌరవులూ - యాపాండవులూ - జూదమూాలు - ఆడిరి దొరలు - వోడిరి వారలు॥ కిడ్క॥

మాటలు.

గజతురగరథాందోళిక ఛత్రచామరాదులు ధరణి మొదలయిన సామ్రాజ్యము లెల్లను పర సింహాసనమున్ను కూడ జూదమందు జయించిన వారల కొప్పగించి, పన్నెండు వత్సరంబులు అరణ్యావాసమున్ను, ఒక సంవత్సరము అజ్ఞాతవాసమున్ను పోవలసినదని యీతీరు నాడిరి వినుమూ జనమేజయమహారాజ అవుననుమూ.

దరువు.

మదగజారథావళులూ - సుదతిమణులు హా వదలి పన్నెండు వత్సరములూ- అజ్ఞాతవాస మొకటి పదమూాడబ్ధమూ లీతీరు సోలినవారు॥

వర్ణన.

మదగజమూాలు - మదగజమూాలు - రాజ్యమూాలు - సుతసతీమణులూ - దాసీజనులూ - పరసేవకులూ - మంత్రీజనులూ దండాదరులూ॥ కిడ్క॥

మాటలు.

యీతీరున ధర్మరాజు శకునిజేయు మాాయ కృత్యంబు తెలియక వోడినవారై యేదియుం దెలియక.

దరువు.

దుగధచ్చిభారాయనియాడ - పాచికలతోడా - పగబూని శకునితో నాడా ధర్మజుతోడా । కోరికౌరవా॥

వర్ణన.

దుగధచ్చిభారా - యని యాటలాడా - పాచికలతోడ - ధర్మజుడోడ - తమ్ములతోడ - వేగమెజాడ॥ కిడ్క॥

మా ట లు.

కడువడిగా జూదమాడవలెనని సహజమున యొడలెరుగక అయ్యోడ పరవశుండై ధర్మజుడు చెడిపోదుననే తెలివి యుడిగి వడిన యనుజుల సహితంబుగ యోడినవాడై దుర్యోధనున కొప్పగించి యుండగా సిడిముడిగొని ద్రౌపతి ఝుడిసి యోడినవారది నిజముగాదని యాజ్ఞజేసి పాచికలు కాలరాచి జూదమాడ నిల్పి యేవురి పతులగెల్చి.

ద రు వు.

పరివారములూ యెడబాసీ వనవాసము జేసీ - కురుమూ ర్తి శూచీ దలచి తమ్ములజూచీ॥ కోరీ॥

వర్ణన॥ కురుమతిరమణా - వేంకటరమణా - వేదోద్ధరణా - సన్మనిస్మరణా - ముక్తాభరణా॥ కిడ్క॥

మాటలు. సకలపరివారమను పృధివీమండలంబును మొదలైన సామ్రాజ్యంబును యెడబాసి మహావనవాసముకు సాహసము జేసి పదిరెండు వత్సరంబులుగడపి తీరిన దినములు లెక్క జేసి పదిరెండింటదెలిసీ అజ్ఞాతవాసముకై యోచించి కురుమూర్తి గిరివరాధీశ్వరుని దలంచి విపినవాసము నిర్గమించి.

దరువు॥ తోంతతఝుణుదాధీంతతఝుణుతాదిత్తాదిముతత॥

సూత్రధారుడు విచారించు మాటలు. వచ్చినటువంటి వారెవరయ్యా స్వామీ వహాకీవహాకీ.

ధర్మరాజు వేషము రావడము.

మాటలు. ఈ చతుస్సముద్ర మధ్యమండలంబందు గర్వోత్కృష్టులైన దుష్టరాజాధిపతుల జయించి శంకించ నీకుంభినీశ్వరులద్రుంచి యీభూమండలంబు అంబికాతనూద్భవున కొప్పగించి చంద్రవంశాధిపతులలో అధికుడనై మించి విరాజిల్లి అంబాలికాసుతుడు సుజనమనోహితుడు దిఙ్మండలాధిపతి పాండురాజుయొక్క జ్యేష్ఠపుత్రుండను మా నామంబులు వినుము భీమా అర్జున నకులు సహదేవులు వినుము నేను యుధిష్ఠిరుండను రాజదూత సకల సుగుణోపేత.

భీమసేనుని వేషము రావడము.

మాటలు. వరెవరె యీ పృధివీ మండలంబున దోర్దండమండితరిపు యుద్ధమండలంబులకుప్రచండమార్తాండస్వరూపుండనైనవైరిమదగజంబులకు

గండకేసరియైన చండహిడింబకుల బాల్యమందు గదాదండంబున మొదలార్చి యుద్దండంబుతోడ వెలసిన పాండుభూపతి పట్టంపు భార్యయైన కుంతితనూద్భవుండనైన విజితవిక్రమ పరాక్రమాభిరాముండను భీముండను రాజదూత జగత్ప్రఖ్యాత.

అర్జునుని వేషము రావడము.

మాటలు. ఈ ధరలో రిపుకులద్విప సమూహంబులకు అకుంఠిత కంఠీరవుండవైన మేరుధీర పారావారాగంభీరసారా చమత్కారపరమోదార శృంగారకారుండనైన సవ్యసాచి కిరీటి భీభత్సు ధనంజయ విజయజిష్ణు శ్వేతవాహన ఫల్గున గాండీవి అర్జునుండను యీ పది నామంబులతో శ్రీ కృష్ణ పరబ్రహ్మ యనుగ్రహంబునకు పాత్రుండనైన దుర్జనుల నిర్జించు యర్జునుండను రాజదూత పటుగుణసమేత.

నకులుని వేషము రావడము.

మాటలు. వరె రాజదూతాగ్రణి యీ భూమండలములో ప్రఖ్యాతిచే స్వర్గమర్త్య పాతాళంబుల సూర్య వ్రాతంబునకు అధికుండనని ప్రసిద్ధి జెందిన శీతాంశులోద్భవులైన సుగుణసాంద్రుండనైన నకులరాజను వెలసితివి వినుమా వెస తెలుసు కొనుమా.


సహదేవుని వేషము రావడము.

మాటలు. యీ లోకమందు యిందుకులోత్పన్నులయిన రాజాధిపతులలో యుక్తుండనయిన సుకుమారసుందర మృదుతరాంగ సౌందర్య సంపన్న సజ్జనుండను అతిప్రియముగలవాడయిన శ్రీ కృష్ణపరబ్రహ్మ నామ సహస్రంబులు నిరంతరంబు మనంబున ధ్యానించె విహిత సుగుణోపహారుండను సహదేవుండను రాజదూతవిహిత విఖ్యాత.

ద్రౌపతి వేషము రావడము.

రాగం – సాసాసాసారిసరీరీదపమగ.

సూత్రధారుడువిచారించుట వచ్చినటువంటివా రెవరమ్మా హాహాహా ద్రౌపతి మాట. ఈ కుంభినియందు అంబుజసంభవజంబభేదిముఖ సుమనోవిసరమునకు అంబరబింబాయమానుండయిన జాంబవతీవరుడు సుందరగిరిధరుడు శంబరారిగురుడు జాంబూనదాంబరధరుడు విడంబమహిమగలవాడు శ్రీకృష్ణమూర్తి భృత్యులయిన పాండవుల కర్ధాంగినైన ద్రౌపతిదేవిని గానా రాజదూత సుగుణవిఖ్యాత.



ధర్మరాజు యోచించుట.

దరువు॥ ధర్మరాజానృపుడూ - యోచించెనపుడూ॥ ధర్మా॥ దుర్మదమనుజులతో మెలగుటకై॥ ధర్మా॥ తొలిగవిపిన వాసామెల్లా - నిలిచేనో క్కా అజ్ఞాతము హాహా॥ బలియులుశత్రులుకలత వెతుకుదురిక తెలియగనుడు సుస్థలమెయ్యదియో॥ యోచిం॥

వర్ణన॥ యోచించెనపుడూ - యోచించెనపుడూ - తమ్ములకపుడూ - తెలిపెనపుడూ - ధర్మజూడూ॥ కిడ్కతో కిణుతరుఘుణుతా.

మాటలు. భీమార్జున నకులసహదేవాదులువినుడి ఈసమయమందు మననామరూపంబులుదాచుకొని యుండుటకు స్థళము కనపడలేదు యెందుకనిన యీపశ్చిమ దిగ్భాగమందు నిశ్చయముగా కర్ణవికర్ణులు భూమేలుచున్నారు యింతెగాక ప్రాగ్దేశము మగధాదులు బ్రోతురు, మహాశూరులయిన కురురాజులు ఉత్తరదిశ పాలించుచున్నారు, మన ముండుటకు స్థళము యెక్కడ గలదు, అజ్ఞాతవాసమునకు యోచించి చూడదగినది మీమనుసులో నున్నది.

ఇందు భీముడనే దరువు॥ యోచించగాయేలా మనకు - చూచిందాయీ తెలియమీకుహాహా॥ దాచుకదగినవిరాటునిపురమున - కీచకునిభయముకు వెరతురు కౌరవులు॥ ధర్మా॥

వర్ణన॥ అన్నయ్యాయోచన - యేలాయోచనా - యెందుకీయోచన - నీమనసూ - తెలియాయోచనా॥ కిడ్క॥

మాటలు. హేఅన్నయ్యా యిక్కడికి దక్షిణ దిగ్భాగమందు మత్స్యపుర మనే నగరమందు బలవంతుడైన కీచకుని బలముచేత అక్కడికి ధార్త

రాష్ట్రిలు రానేరరు నాయొక్కమాట మన్నించి అక్కడికిపోవుట వుచితము గాదా తెలియరాదా.

దరువు॥ ధరణీసురుడాధర్మజూడూ - వలలూడంద్రూభీముహూహ
నరుడుబృహన్నలతురగ గోపతులుశ్రీ - కురుమతిహారికృపనరమాద్రిజులై॥



ద్రౌపతి ధర్మరాజుతో అనే దరువు.

ఘనమూగనుదీని యోచన జేయుటదియేమోవినగా దెల్పుముధర్మజా- కాంతావినగాదెల్పుము ధర్మజాహాహా॥ ఘనపరాక్రమాభీమార్జునులూయిరు వురునుండ॥ ఘన॥

వర్ణన॥ కాంతాయోచనా - పతీయేయోచానా - యెందుకీయోచానా - యెక్కడిదియోచనా పాపమోచనా॥ కిడ్క॥

మాటలు. హే ధర్మరాజా తాము అజ్ఞాతవాసముకై చాలా ఆలోచన చేయుచున్నట్లు తోచుచున్నది హే కాంతా సద్గుణవిశ్రాంతా.

దరువు॥ అనుజూలుత్రిభువనామూలయందువిజయూలూ - అనగనూ మునువినవా - అనువొందమీయాజ్ఞాగొని - యెంతపనియైనక్షణములో పలదీర్తురూహా॥ ఘు॥

వర్ణన॥ విడువిడుకాంతా - విడువిడుకాంతా - నీమదిచింత - జేయగకొంత - యాలనెవింత - యాశ్రముంత - దగిలెనుస్వాంత - అయ్యో భగవంత - రుక్మిణి కాంత॥ కిడ్క॥

మాటలు. ఇదిగాక మీ అనుజులు భీమార్జున నకుల సహదేవులు

మహాబల పరాక్రమవంతులు త్రిలోకములయందు విజయము గలవారలై యుండగ యోచించ నేటికి యిమ్మాటికి॥

దరువు॥ పది రెండు యేండ్లు యీ పగిది కాననమందు యొదిగివుండిన వేళలో - తదవాసమునా యేదైనారక్షించె తుదకు యీగవపతి తోడుమీా కుండగా॥ ఘన॥

వర్ణన॥ పదిరెండేండ్లు - పదిరెండేండ్లు - కాననమందు వుంటిమి ముందూ - అనుదినమందూ - హరిగోవిందూ - కృపతోనందు యీస్థల మందు - కృపయుంచు ముందూ॥ కిడ్క॥

మాటలు. అంతేగాక యీఅరణ్య వాసమునందు పన్నెండు యేండ్లు యే మహానుభావుని యనుగ్రహంబుచే కడతేరితిమో తుదకు అజ్ఞాతవాస ము నొక సంవత్సరమును నా శ్రీ కృష్ణపర బ్రహ్మమూర్తియే పరిపాలించ గలడు నిజమని తెలియుడి నామాట వినుడి.

దరువు॥ కరిరాజు మొరవిని హరియూతా చనుదెంచీ - కరుణాతోడుత బ్రోవడా - పరమ భక్తుడవీవు హరిపాలన సేయూ కురుమూర్తి హరి గలడూ మనకిపుడూ॥ ఘన॥

వర్ణన॥ దయరాదా - కాంతా దయరాదా - యిది మరియాదా వేడగలేదా - ప్రేమయు లేదా॥ కిడ్క॥

మాటలు. ఇంకా వక్కమాట వినుము గహనమందు కరిరాజు మక రిచే జిక్కి శ్రమనొంది హరినిగూర్చి మొరసేయగా అతి త్వరితముగా వచ్చి మకరి శిరము త్రుంచెను తామైతె భగవద్భక్తి గలవారలు పరమ భాగవతోత్తములు మిమ్ము పరిపాలన సేయుట ఆశ్చర్యము గాదు. ఆ యోచన సేయగూడదు.



విరాటరాజు వేషము రావడము.

సూత్రధారుని మాటలు. వచ్చినటువంటి వారెవరయా స్వామి హాహోహో.

విరాట్రాజు మాటలు

వరెవరె రాజదూతాగ్రణి క్షత్రియ సముదాయమునకు భయంకరుడైన యీ ధాత్రియందు క్షత్రియులలో నుత్తముడనైన వాజీవారణ స్యందనాందోలిక ఛత్ర చామరాదులచేతను శోభితుండనైన యీమత్స్య నగరమునకు అధిపతినైన విరాట భూవరుడను గానా రాజదూతా వటుగుణ సమేత॥

సుధేష్ణ వేషము రావడము.

యాశ్వర్యమైన సింహాసనమునకు పాత్రుడయిన మందమతులయిన శత్రుకులముల నిర్జించి ప్రకాశించి కడుధీరుండయి బడుగు జనములకు కడుపునకు కడుపునిడి తోడుగ వస్త్రంబులిచ్చి బ్రోచుటకు కల్పవృక్ష మయిన భోగమందు అమరేంద్రుడయిన శత్రువులకు అరవింద బాంధవ నందనుండైన విరాటరాజాధిపుని అర్ధాంగినయిన సుధేష్ణదేవిని గానా రాట్దూతా కింకరజనాధినేత.

వ. తదనంతరము పాండవులు జమ్మివృక్షమునకు పూజించుట.

దరువు॥ అమ్మా వినవె జమ్మీ కొమ్మ మామనవి గైకొమ్మా మామనవి విల్లానమ్ములు జిమ్మా కొనవమ్మా॥ అమ్మా॥ నేను అర్జునుడూ పెంపొసగానడిగితేయిమ్మా - కానిపరులకు మిగుల గనుపడ తగదమ్మా॥ అమ్మాయిలలో అర్జునుడు మిక్కిలి వలగొనిపూజించి- కులదైవముగ మిమ్ము గొలతురుగదవమ్మా॥ యిరవొందగ అజ్ఞాతావర్షము యిత్తరి జరిపి కురుమతి శ్రీహరి కృపచే కొనియెదమమ్మా॥ అమ్మా॥

మాటలు. హే శమీవృక్షమా ఈ యజ్ఞాతవాస మొక సంవత్సరము విరాటనగరమందుండి తదనంతరము మిమ్ము పూజించి ధనురాది సాధనంబులు గొని చనియెదము మిగుల స్తుతియించెదము.

వ. అందుకు భీమునకు కోపము సంఘటిల్ల ద్రౌపతితో అనుట.

గీ॥ తాము ధనువులుగొనగ స్వతంత్రులగుట । నేను పరతంత్రుడుగనుండు టేమివింత । కాని తెలియదు యిటువంటి కౌతుకంబు । వింటివే సాధ్వి ద్రౌపతి విమలనేత్రీ॥

మాటలు. హే ద్రౌపది తాము ధనురాది సాధనంబులకు స్వతంత్రు లగుట నేను అస్వతంత్రుడ నగుట తోచబడెను. మొన్న సభలో దుశ్శాసనుండు నిన్ను తోలుకవచ్చి వస్త్రాపహరణము సేయు సమయమున వారి ఆజ్ఞాబద్ధులమయి యుంటిమిగాక ఆ సమయమందు అగర్వ ఖర్వ దుర్వారులయిన నూరుగురు దుర్యోధనాదుల పట్టి పట్టున చీల్చి కరిపుర ద్వారంబులకు హ రంబులు శాయకుందునా పూరక నే వుందునా తాము మహావీర యోధులయినట్టు నేను అనాధనైనట్లు తోచుచున్నది హే కాంతా సద్గుణ విశ్రాంతా.

ద్రౌపది॥ క॥ శ్రీమహితసకల సుగుణో । ద్ధామప్రతాపాభిరామదానవనారదో । స్సీమానువిపులతరబల । భీమా పరాక్రమను నామ భీమలలామా॥

మాట. తాము అజ్ఞాతవాసము చిత్తగింపవలసినది యెందుకనిన తాము అతిపరాక్రమాభి విక్రములనిన్ని అతికోపోద్దీపిత మానసముగలవా గలవిన్ని యెంచి యీరీతిగ నుడివినారు వినుమా యిందుకు సంశయింప పని లేదు అతివిక్రమ పరాక్రమాభిరామ సుగుణస్తోమ.

వ. పంచపాండవులు మారు వేషముధరించి విరటుని పురమునకు బోవుట.

దర్వు॥ కంకుడాయను ధర్మరాజుడింకాభీముడువంటకు - శంకిలకా వలలునామముతోనపూడూ॥ కంకూ॥ హయగోపరివృఢులైరీ - నియమము తోమాద్రిజులు - సయముతో ద్రౌపదీ - సైరంధ్రియయ్యే॥ కంకూ॥ తొలుతా స్వర్లోకమునా ఆ పూర్వశి శాపంబుచే - యిలలో అర్జునుడూ బృహన్నలతానయ్యే॥ కం॥ మురహారుని స్మరియించుచు విరటుని పురమున కేగగ - ధరణీశుడువారల చరణములకు మ్రొక్కె॥ కం॥ యిరవొందగ కురుమూర్తి గిరివరమందిరుడైన - హరికృపచేనుండిరీ కరుణతో నపుడు॥ కంకూ॥

వ. విరాటరాజు ధర్మరాజును సన్మానించుట.

మా. ధన్యుడనైతినిస్వామి మిమ్ము పొడగన్న మాత్రాన మున్ను నేజేయు జన్మజన్మాంతరపాపములు నన్ను విడచిపోయెను నాపుణ్యవశంబున మిమ్ము పొడగంటిని సన్నుతించెదను మీరున్న స్థలమెయ్యదియో తెలుప నగు తపోనిధాన మూర్తివిశదసత్కీర్తి.



ధర్మరాజు విరాటరాజుతో అనే దర్వు.

దంతినగరిధర్మరాయునీ చెంతనుండుదుమూ॥ దంతి॥ కుంతిసుతులా గొలిచిమేమూ- కొంతదినములు గడిపి పిదప॥ దంతి॥

వర్ణన॥ వినురాజా - దినకరతేజా - కవివరభోజా - కల్పభూజా - వినుమహారాజా॥ కీద్క॥

మా. కరిపురాధీశ్వరులు మా శిరంబునన్న వార యిక్కడికి రావడమునకు కారణ మేమనిన తెలుపుదువిను రాజా రవికోటి తేజా.

దర్వు॥ వొక్కదినమూ కౌరవాదులూ - పాండునందనులూమక్కువతో నాడిరిజూదములూ - యెక్కువైనరాజ్యమోడీ - నిక్కముగ సోదరుల గూడీ - అక్కజముగా వనమునందూ - పెక్కుదినములుండిపిదపా॥ దంతి॥

మాటలు. చూడగను కపటమునను ఆడిరట జూదములు వోడిరట రాజ్యములు పూర్తిగా వినుము రాజా యిందునిభతేజా.

దర్వు॥ రెండు ఆరు యేండ్లువిపినములో - పండియు మేముండగనూ- యేభూమండలమునా కేగినారో - యెందు అజ్ఞాతముకొరకై పాండుసుతులా గానమైతిమి॥ దంతి॥

మా. క్షత్రియోత్తములు కుంతి పుత్రు లేవురు నర్ధరాత్రియందు మేము సుషుప్తిజెందివున్న సమయమున యెందు బోయినారో తెలియదు నందనందనునకే తెలుసును వారిని వెదకుచు యిందు వచ్చితిమి యిందు లేరైరి నేడూ మముకరుణ జూడు.

దరువు॥ మరుగు వేషమూలతో భోగా తెరవా సహితముగా - గురుతులూ దెలియాకుండగా బాగా - నరిగిరీ యీ కరణియనుచూ ధరణి మెల్లా గ్రమ్మరినీ - పురమునా కేతెంచితిమీ - కురుమతి శ్రీ హరికి దెలుసును॥ దంతి॥

మాటలు. హే విరాటరాజా వినుము రాజసేవ దొరకక మేము భోజనము సేయువారముకాము సహజమిది మాధర్మము పరులకు తెలిపితే నిది ఆశ్చర్యము తోచబడును యీ జగతియందు మమ్ము రక్షించేవారల కానమయ్యా యిది మా ధర్మమయా.

విరాట ధర్మరాజుల వాదం దరువు.

ధరణీసుర యేవురు నుండుడి మీవర మందిరమందూ యిందూ - యిరువుగ యీ నలుగురికి నరచిదీ యేకార్యములందూ యిందూ॥ ధర॥

మాటలు. వరకంకార్యులవారు వినుడి మా మందిరంబున నుండుటకు యీ నలువురికి యేమికార్యమందు పరిశ్రమ గలవారలు తెలుపదగు తపోవిధిమూర్తి విషదసత్కీర్తి.

ధర్మరాజు దరువు.

పాకచమత్కృతి ననేకవిధంబులవీకనొనర్చును రాజా రవితేజా - గోలహయశిక్షకులుగనీ యిరువురి చేకొనదగు రాజాను తేజా.

మాటలు. హే విరాటరాజా వినుము మున్ను పాండవులకడ నుండు కాలమందు పరిపరిభక్ష్యాన్నాదులు జేయుటయందు భీమునకు సైదోడంద్రు వీని నామము వలలుడంద్రు యీ కలియుగమందు నలరా జనవచ్చును యీతడు నాటకాలంకారముల యందు నలరా జనవచ్చును వినుమూ వీని గనుగొనుము యితడు నాటకాలంకారములయందు విద్య ప్రవీణత గలిగినవాడు తక్కిన యీయిరువురు హయగోపరీక్షకులు నేను సర్వశాస్త్ర నీతి పురాణములచేత ధర్మయుక్తమయిన భూసురసన్యాసంబు వహించి కంకార్యులమైనాము వినుము వెస తెలుసుకొనుము.

దరువు॥ ఘనముగమీమన్ననకు పాత్రులము అనవరతము రాజా కవి భోజా - ధనకనకములందున మీసరి అనవరతము రాజా - కురుమతిహరి మమ్మిటు తగబ్రోచును యిరవొందగరాజా॥ ఘన॥

ద్రౌపదిదేవి సైరంధ్రి వేషము ధరించి సుధేష్ణచెంతకు బోవుట.

క॥ ఆహాదమ స్తకము త । ద్రూపము నీక్షింపుచును గుతూహలమడర౯।
భూపాలమహిషియిట్లను । నా పొలతుకతోడ నుచిత మయ్యెడుభంగి౯॥

సుధేష్ణ అనుట. గీ॥ ఏదికులము నామ మెయ్యేది యెవ్వరి । దాన వేమి పనికిబూని యిప్పు । డెచట బుద్ధిదలచి యేగెద వింతయు । నెరుగ జెప్పు మాకు మెరుగుబోణి॥

ద్విప॥ రాజీవముఖి యింద్రు రాణివో నీవు - తేజమింతని జూచి తెలుపంగ రాదు - సురయక్షగంధర్వ సుదతివో లేక - నర యక్షకిన్నెర నాగాంగ నావో - పరికింపగాను మీ పరమేష్ఠి సతివో - యిరవొంద శ్రీహరి యింతివో లేక - హరుని యిల్లాలివో యతివరో నీవు - మరునిరాణి వోచూడ మరిచోద్యమయ్యె - యెందుండి వచ్చితి వెందుబోయ్యెదావో - యిందురా పనియేమి యిందీవరాక్షి - పేరేమి వూరేమి పెనిమిటి యెవరూ - సారె కులాచార సద్ధర్మమేమీ - నినుగను గొనగానె నెనరుప్పతిల్లె - అనుమానమును మాని అతిశీఘ్రముగను - వినగదెల్పవె కొమ్మవేడుకలిమ్మా.

దరువు॥ చెలియాబల్కవెచంద్రవదనా - నాచెలివింతోడనుకుందరదనా॥ చె॥ తలిరాకుబోణి నీకులమేమి స్థలమేమి - యిలగృమ్మరిలను మిక్కిలిచోద్యమయితోచు॥ చెలి॥ పతిసుతహితులు యెవ్వారు - యీ క్షితియందుకలిగివున్నారూ - అతిరూపవతివి వక్కతివిరాకతమేమో రతివో పార్వతివో ద్రౌపదివో చిత్రమ్మయ్యె॥ చెలి॥ అనుమానము విడనాడూ - నాతో అనువొందగనుముచ్చటాడూ - కనుగొనినంతనె మనుసుసంతస మాయె॥ చెలి॥ సరసిజాననజాగు లేలా - యింత వెరుపేలనే ముద్దుబాలా యిరవొందగాను శ్రీకురుమూర్తిహరిబ్రోచూ - తరుణియీధరణి నీకరణి రాబనియేమి॥ చెలి॥

మాటలు. హేఉడు రాజముఖి వినుము తలిరుపాదములు చిలుకలువలె పలుకులు అరబులదోలుతోడలు లఘువుగలలేడి చూపులు ధనువులబోలు కనుబొమ్మలు యింద్రనీలములదెగడు ముంగురులు పగడంబులమించు యధరంబు కుందకుట్మలంబుల గేరు దంతంబులు గలిగిన దానవు యిక్కడికి రావడమునకు పనియేమి నీనామమేమి కన్యాకులమణీ సౌందర్యశిఖామణీ.

ద్రౌపతి తన వృత్తాంతంబెల్ల సుధేష్ణతో దెలుపుట.

మాటలు. హే సుధేష్ణామణీ వినవమ్మా సైరంధ్రిజాతి సంభూతను మాలినియను నామంబు గలదానను వినుమా విరాటభూవరుని కొమ్మా.

సుధేష్ణ మాటలు. హే భామామణి సైరంధ్రిజాతి యనగా మాలిని యనగా యేజాతి యే నామమో సక్రమముగా దెల్పవె కొమ్మా బంగారు బొమ్మ.

సైరంధ్రి అనుట.

శ్లో॥ సైరంధ్రిపరడేశ్మస్తా - స్వవశాశిల్పి కారికా ఇత్యమరః॥

టీక. గంధలేపనమున్ను తిలకనిర్మాణమున్ను మొదలయిన పనులు జేయుచున్న స్త్రీ పేరు తెలిసి వినుము నిలచి గనుమా.

ద్విపద॥ వినవమ్మ సుధేష్ణ విన్నపంబొకటి - మునుపాండవులు జూదమాడినపిదప - వనమునపన్నెండు వత్సరములుండి - చనిరి యజ్ఞాతవాసమునకై విన్న - పాండవులేవురు పణతిద్రౌపతియూ - నిండురాత్రివేళ నెటుబోయినారో - ద్రౌపదిదేవిని తగ వెతుకుకొనుచు - ఈపురంబునకిపుడు నేతెంచినాను॥

దరువు॥ మందగమన సైరంధ్రినేని గృహమందు నుండగ వచ్చితి పల్లవి॥ సుందారి ద్రౌపతియందు సేవకురాలై - యుందూ నేనందూముందూ - యేమందూ॥ మంద॥

వర్ణన॥ వినువినవమ్మ - విరటునికొమ్మ బంగరుబొమ్మ - కాంతులు జిమ్మ - రతనపుబొమ్మ - సరిలేదమ్మ - మనవినమ్మా॥ కిడ్క॥

మాటలు. హే మందగమన సుధేష్ణామణీ వినవమ్మ మనవిచేకొమ్మ చంద్రవంశాధిపతులైన పాండవుల అర్ధాంగియైన ద్రౌపదీదేవికి యింపొందేటట్టుగా సేవకురాలనై వుందు నేనందుముందు.

దరువు॥ అడవిలో ద్రౌపదిపణతి వెంబడి నేను పుడమిసంచరించితి నడురాత్రియందు కెక్కడికేగిరో హాహా - కడువాడిగావచ్చితి యిటు జొచ్చితి॥ మం॥

వర్ణన॥ తెలిపేదనిందు - ద్రౌపది యందు - సన్నిధినందు వుంటినిముందు - మేమనేందు శ్రీహరినిందు - స్తుతియింతుముందు॥

మాటలు. నిన్నటిరాత్రియందు ముందున్న విపినవాసమునందు పాండవులకు యెన్నగా పన్నెండువత్సరంబులు నిండుట తిన్నగాగురించి అజ్ఞాతవాసము జరుపగావలసి ద్రుపదనందనయైన ద్రౌపదిదేవిని మున్నిడుకొని పతులేవురున్ను కన్నుగవదెరచి చూచినంతలో వారలు గనిపించనందున వెదుకుచు వచ్చితినమ్మా విరటుని కొమ్మా.

దర్వు॥ ఈసమయామునానన్నే లెదవని చాల ఆసించుకొనియుంటినే - దాసినయ్యెదను నిరాసింపకుండితె - వాసి కెక్కెదనంటెసీ వాల్గంటిని॥ మంద॥

వర్ణన॥ దయారాజుడు - దయారాజుడు - నాపై నేడు - కరుణాజూడు - వినువిను నేడు - శ్రీహరితోడు - దెలిపెద నేడు॥ కిడ్క॥

మాటలు. ఈ సమయమందు నిరీక్షించక గ్రాసమొసంగి పోషించి నట్టయిన దది రెండువత్సరంబులు నీదాసినై యుందు నీగృహమందు.

దర్వు॥ నిరతాము కురుమూర్తి గిరిశ్రీనివాసుని - మరువాకనిలచే దనూ - కరుణించి బ్రోవు యిత్తరిని బంగరుబొమ్మ-సుతసోదరుల కెల్లసుకృతాముగదవమ్మ॥ మంద॥

వర్ణన॥ విరటునియునతి - విరటునియువతి - వినవే నాతి - విశదఖ్యాతి - నామదిరీతి వుండుము నాతి - సద్గుణయువతీ॥ కిడ్క॥

మాటలు. హే సుధేష్ణామణి వినవమ్మ నీ గృహామందు పరిచర్య జేయుచు నుందునమ్మా ముద్దుగుమ్మా.

సుధేష్ణ అనే దర్వు॥ కొమ్మరో వినుమా - యమ్మరో గనుమా - సమ్మతంబు గాను సంతసించుమా॥ కొమ్మ॥ చింతాబాసి మా చెంతనుండుమా - యింతీపూలబంతీ సౌఖ్యమూ గనుమా॥ కొమ్మ॥ పున్నమా చందురునీబోలునీముఖమూ - వన్నెలాడినిన్ను గన్న కోర్కెదీరు॥ కొ॥ భూమికురుమతి ధాముకభిమతీ - భామయిందునుండు భయము బాసియుండు కొమ్మ॥

మాటలు. హే సైరంధ్రిరమణి వినవమ్మ వెరపులేక నా మందిరంబున సుఖంబున నుండవె కొమ్మా.



కీచకుని వేషము రావడము.

దరువు॥ తోంతతరఘుణుతాదీమ్తతరఘుణుతాధిత్తాతీమత॥
సూత్రదారుని మాటలు. వచ్చినటువంటి వారెవరయా స్వామి హాహో.

కీచకుని మాటలు. వరెవరె పరివారముతో వచ్చి కరములు మొగిచి అతిఆశ్చర్యముగా విచారించెదవు నీవెవ్వరో తెలుపుము వేగచెప్పెదను బాగ సూత్రధారి మాట ఇచ్చట ముచ్చట లరయవచ్చిన వారల నెచ్చరించుచు రాజాజ్ఞచే యిచ్చటనుండెడి సారథినిగానా తామెవ్వరో తమనామధేయం బెద్దియో శీఘ్రముగ దెలుపుడి నామనోవాంఛ దీర్పుడి.

కీచకుని మాటలు. ఈ పుడమియందుండు రాక్షస సముదాయము నకు కిరీటియైనవాడును మదించి హుంకరించి నాయెదుట సంచరించె, గర్వోత్కృష్టులైన శత్రురాజుల మదమణంచి మేలు వృద్దండప్రకాశుల నిర్జించే వేళ రక్షించేవారెవరు పరమేష్టి చక్రాదుల పురములుపట్టి యూచి చూచెను ముక్కంటికి తెలుసు నాబలము రాజదూత జగత్ప్రఖ్యాత.

వరె యీపుడమియందు కడువడిగా ఝుడిసి భవాండములు పోడి పోడిగాగలవు గడగడవణకి తడబడి శిడుముడిగొని దృఢముజెంది బెగ్గరిల్లి మిడిసిపడ రవిచంద్రులు తావులుదప్పిరి వినుమా నాసాహసంబు గనుమా.

యింతేకాక వుద్భట పరాక్రమము యొక్క రాజకులమనె పర్వత సముదాయమునకు దిట్ట వజ్రపాణినైన కరిశిరము భేదించె కేసరియైన యీ ధారుణిలో వైరిరాజుల నడంచి విరాటునకు కానుకలొసంగ జేసిన కడు ధీరమతినైన కీచకుండను నానామంబు వినుము, రాజదూత జగత్ప్రఖ్యాతా.

కీచకుడు సుధేష్ణతో అనే దరువు.

క్షేమమాధామమందూ - అక్కయ్య ప్రేమతో దెల్పుముందూ - యిందూ॥ క్షేమ॥

వర్ణన॥ అక్క క్షేమమా - అక్క క్షేమమా - మీారలు క్షేమమా - బావాక్షేమమా - వినవినవమ్మా - తెల్పవెకొమ్మా॥ కిడ్క॥

మాటలు. హే మానవతి అక్కయ్య వినుము. మీాధామమందు సర్వులు క్షేమమేనా - అరసి నేడు కరుణజూడు.

దరువు॥ ఉత్తరోత్తరులుయందూ పోయినరు - యెత్తుకొని తెమ్మనిందూ చిత్తమిటునై పదిందూ - నామదితత్తరము శాంతినొందూ - యిందూ॥ క్షేమ॥

వర్ణన॥ ఉత్తరోత్తరులు - చిత్రజాతకులు - వుత్తమమతులు - ప్రజ్ఞాన్వితులు - చిత్తజప్రబలులు - రాజాన్వితులు॥ కిడ్క॥

మాటలు. ఉత్తరోత్తరులు యెందుబోయినరో యిందులేరు సందేహింపక ముందు నీనందనుల గనుగొందు ఆనందము జెందుదు సర్వబంధువులు కుశలమేన తెలుపు గాన.

దరువు॥ వుడురాజ బింబాననా - వయ్యారి నడురాజ గజగామనా
కడుబెళుకుచూపులలనా - గనుగొన్న నెడ నాదుమదినిలుచునా॥

వర్ణన॥ వినవినవమ్మా - యిదియెవతెమ్మా - బంగరుబొమ్మ
ముద్దులగుమ్మ - కాంతులుజిమ్మా - చక్కెరబొమ్మ - చక్కనికొమ్మ
సరిలేదమ్మ - యీసతికురులు - యీ సతికురులు - తుమ్మెదగములు
తెరవాతొడలు - అరటులబోలు - యీసతిచనులూ లికుచాములూలు
పణతీకనులూ - కలువలబోలు॥ కీడ్క॥

మాటలు. అక్కయ్యా నీ ఆలయమందు నొక్కమదించిన యేను గను దీక్షరించె నడుపు గలిగిన యీ జగతియందు అధిక లావణ్యసుందరి శిఖామణి యిది యెవతి దీనివుభయ కుచమధ్యమందు నావుల్లంబుజిక్కి రాదేమిసేతు దీని ద్వంద్వకుచ ఘురుమంబుచే నశియించెనో విరహసంతాపాగ్నిచే కరిగెనో దీనిలావణ్య సుధాసముద్రమందు మునిగెనో దీనివయస్సనే కాంతారంబందు మన్మధుండనే తస్కరుం డపహరించెనో నాకు ఆశ్చర్యము తోచుచున్నది అక్కా నాయందు అక్కరదలంచి నన్ను దక్కించుకొనవలెను దీనినా కొనగూర్పవలెను.

దరువు॥ తరుణియిరుకుచములందూ - నామనుసు యిరువుకొనితిరుగ దిందూయిందూ - బిరుసుతొనరిగి కరిగినదోమందూ - కురుమూర్తి హరి నెరుగ డేమనందూ - యిందూ॥ క్షేమ॥

వర్ణన॥ యీసఖిమోము - చంద్రునిసమము - తెలిపెద వినుము -
నామనవినుమూ - నన్నుగను గొనుమూ॥ కీడ్క॥

మాటలు. యీయింతి కళంకరహితమయిన రాకేందుముఖి సొగసు వయ్యారి మన్మధునిచేతి కఠారి విజితగడగమనకలకంఠికమలనయన దీనినా కొనగూర్చు నామది సంభ్రమముదీర్చు.

సైరంధ్రి సుధేష్ణతో అనుట.

దరువు॥ వచ్చినవారెవ్వరెకొమ్మా - నచియింపవమ్మా॥ ప॥ చూచి యుతముదాచకనై జాచియు దుర్వాచకముల - కీచకుడని పలుకగాదగునా
రాచవాడలోనా॥ వచ్చి॥

వర్ణన॥ చూడుచూడు - చులుకనివాడు పైబడువాడు - చెడిపోతాడు - నీతమ్ముడు - తెలియగలేడు - దుర్మార్గుడు॥ కిడ్క॥

మాటలు. యీ రాచనగరిలోపల సతులజూచి నిలువనోపక నీచవాక్కులు బలుకుట కీచకునకు వుచితమేనుమమ్మా కూడదని తెలుప తగునమ్మా.

దర్వు॥ ఇంతిరో బలవంతులు నాకాంతులు గంధర్వులేవురు - దృంతురనుచు తెలియగబోడూ - విభ్రాంతుడీడు॥ పచ్చి॥

వర్ణన॥ వినునాపతులూ - వినునాపతులూ - విలసితమతులూ - బలసంయుతులూ - దేవాకృతులూ - దుర్జనహతులూ - గంధర్వులూ॥ కిడ్క॥

మాటలు. ఇంతేగాక నాకాంతులు మహాబలపరాక్రమవంతులు గంధర్వులు యేవురుగలరు దుర్మదులదృంచి వేతురు తెలియజాలడు వ్యర్థముగా చెడిపోగలడు.

దర్వు॥ గురుతరముగకురుమతి శ్రీహరినినమ్మి తరుణియనుచు గురుతుగనీవైన తెల్పవె తరముగాదనవు॥ వచ్చి॥

వర్ణన॥ వినువినునాతి - వీనికినీతి - లేదెఖ్యాతి - తెలుపుమురీతి - యిదిప్రఖ్యాతి - కురుమతిహరినె - కురుమతినె - నమ్మితిమదినె యిటులనదగునే॥ కిడ్క॥

మాటలు. శ్రీకురుమూర్తి హరిని నిరతము నమ్మిన తరుణీమణి యని తెలుపదగునమ్మా బంగరుబొమ్మా.

సుధేష్ణ కీచకునకు బుద్ధి జెప్పుట.

దర్వు॥ శోకవరాళి॥ పరనారీమణులాయీ పగిదిమోహించుట తరమేమన్నా - శిరియునాయువుదీనాక్షీణించుతమ్ముడ తెలియవన్నా॥ ప॥

వర్ణన॥ వినువినవన్నా - యిదితగదన్నా - పరస్త్రీయన్నా యెవ్వరువిన్న నవ్వేరన్నా - నామనవివిన్నా - మేలగునన్నా॥ కిడ్క॥

మాటలు. పరస్త్రీదోషముచేత బహుమంది హతమై పోయినారు పరస్త్రీల గవయుట పరద్రవ్య మపహరించుట పరనిందలు సల్పుట యీ అపరాధులకు దూరమాదురని పెద్దలు బలుకుదురు వద్దుపోవన్నా బుద్ధివినవన్నా.

దర్వు॥ అందారివలె నొక్కఆడుదానికి యింతాయెందుకన్నా - గంధర్వులేవురు గలరు దీనికిపతులు తెలియవన్నా॥ పర॥

వర్ణన॥ వినువినురోరి - యిదిపరనారి - మనసిటుగోరి - చెడకురోరి దోషకారి దుష్టాచారి - యేలర వోరి॥ కిడ్క॥

మాటలు. యీలోకమందు అనేకస్త్రీలుగలరు అందరివలెయిదివక్క ఆడది యిదిగాక గంధర్వులసతి యిది యందరవలెకాదు మందర యమ దండనకు లోబడకు తమ్ముడా చెడకు.

దర్వు॥ కన్యాదాసీలునీకూయెన్ని కావలసినా వున్నారన్నా - అన్య భామలబొంది హతమయ్యి బోవుటయెందుకన్నా॥ కన్యా॥

వర్ణన॥ నాగృహమందూ - కోరినవిందూ - వున్నారిందూ - నీమన సందు - కోరిమియిందూ - చూడుమియిందూ - యీచెలులందూ॥ కిడ్క॥

మాటలు. అనుజా నా మందిరంబులో నీవపేక్షించిన వారల అనుకూలించెద వినుమా సుఖము గనుమా.

దర్వు॥ ఇచ్ఛలేనియింతినెనయాగ అపకీర్తి వచ్చునన్నా - అచ్యుగ కురుమూర్తి - హరియునీమాటలు మెచ్చడన్నా॥ తర॥

వర్ణన॥ దీనిపతులూ - బలసంయుతులూ - దేవాన్వితులూ - ప్రజ్ఞాన్వితులూ గంధర్వులూ - విలసితమతులూ॥ కిడ్క॥

మాటలు. వరెమూఢ యిచ్ఛలేనటువంటి మచ్చకంటిని గోరితె వచ్చును అపకీర్తి మెచ్చడు కురుమూర్తి అచ్యుతుడు పూర్తి.

కీచకుడు సుధేష్ణతో అనుట.

దర్వు॥ భామామణియీమానిని - కామించితిభోగింపగ॥ భా॥ ప॥ నోమునునోమినా నోముఫలింపగ - వేమారును నామానసమేమారక కాముడేసె॥ భా॥ అక్కరో యీచెలి చక్కనిదానిగనీ - నిక్కముగనక్కముడు - తిక్కమొగమొక్కజేసె॥ భా॥ చానమొగముడాలు చందమామనుబోలు - దీనిబోలుదాని పనిబూని దివిగానిగన॥ భా॥ భూమిని కురుమతిధామునకభినుతి - ప్రేమామున నామానసకామములుదీరజేతు॥ భా॥

సుధేష్ణ కీచకునకు తిరుగా బుద్ధి జెప్పుట.

దర్వు॥ మన్నించినామాటవినుమా అన్నా యింటికిజనుమా - ఆపతి వ్రతను నీవాసింపగబోతె పాపమగ్గలమౌను గనుమా॥ అన్నా॥

వర్ణన॥ అన్న వినరా అన్న వినరా - నా యన్న వినరా యింటికి జనరా - యిది హితమటరా - తెలిపెద వినరా - తమ్ముడ వినరా॥

మాటలు. తమ్ముడా వినుము. ఆమె మమ్ముసేవించినది అత్యాచారముగా మాటలు బలుకకుండుము నిక్కముగ వక్కసారివైన యీమెకు

పనిచెప్ప మేమే వెరతుము. నీ మనస్సునకు తెలియక మదోన్మత్తతచేత యీ మెను యీలాగు బలుకుట మరియాద కాదు, దుష్టా, పరమ పాపిష్టా.

దరువు॥ దుర్మార్గులను యమధర్ముడు శిక్షించు దుర్మార్గ మిదియాల యాలవినుమా - అన్నా యింటికి జనుమా॥ మన్నించి॥

వర్ణన॥ దుర్మతుడంచూ - యముడు నెంచూ హరిశిక్షించు తెలిపెదనంచూ తెలిపెదవినుమూ - సుఖమూ గనుమూ - నన్నూగనుమూ॥ కిడ్క॥

మాటలు. వరే దుర్మార్గ వినుము. ఈ ధారుణియందు దుర్మార్గుల యిన పురుషులను యముడు శిక్షించును నీవాపె నపేక్షింపక జనుమా నా మాట వినుమూ.

దరువు॥ పరసతిబొందిన దురితాము లేతెంచూ - కురుమూర్తి హరి మెచ్చవినుమా - అన్నా యింటికి జనుమా॥ మన్నించి॥

వర్ణన॥ హరిమెచ్చడూ - హరిమెచ్చడూ - శ్రీహరి మెచ్చడూ - మతిలోమెచ్చడూ మతిలోమెచ్చడూ శిక్షించగలడు - వినునాతోడు - బ్రోవగలడు॥ కిడ్క॥

మాటలు. బలాత్కారము చేత పరసతులను బొందిన పాప మగ్గల మానూ వినుము నేడు తెలిసి చూడు.

సుధేష్ణకు కీచకునికి వాదం దరువు.

కీచ॥ అక్కరో వినుమా - అతివరో గనుమా - పెక్కు మాటలాడ నీకు ప్రియము గాదమ్మా॥

సు॥ అనుజా వినరా - ఆత్రమేలరా - మనసు నిల్వజాలవింత మరులుచాలుర॥

కీచ॥ యింత చక్కనీ యింతినీ గని - మంతనమున నోర్వజాల మానినీమణి॥

సు॥ గరుడగమనునీ కురుమతీశుని - నిరతము మది మరువకాను స్మరణ జేయుమా॥

తిరుగా కీచకుడనె దరువు.

నెన్ను జెప్పిన వినవమ్మా - యీ వన్నెలాడిని విడువా నమ్మా॥ ప॥ మన్ననతోడ నీ సన్నిధిలోపల వున్నందుకే నేను నిన్ను వేడితిగాని॥ యె॥ నెంతో చక్కనిదీ ఈ యింతీ - మరునికాంతినగూ పూలబంతీ - మంతానమునకు నామందిరమున నుంచె - కాంతలలోన మన్నింతు యీ కాంతనూ యెన్ని॥ నిలుపజాలని మోహమాయే - ధైమొ తెలుపరానిది చిత్రమా

యే - అలుకపడక నన్నూ ఆదరించవమ్మా - తెలుపుదు కురుమూర్తి తెలిసేటట్లుగ నీకు॥ యెన్ని॥

వ. కీచకుడు సైరంధ్రిపై మోహముచే తత్తరపడి ఆ సుందరీ మణిపై బడు సమయము గురుతెరింగి సుధేష్ణ కీచకునకు మరుగు మాటల చేత నీ తావునకు పంపించగలనని నుడివిన కీచకుడు పోయిన తదుపరి ద్రౌపతితో యిట్లనియె.

దర్వు॥ పోపోగదే - పోగదే సైరంధ్రి వేగా॥ పో॥ దాపురమైనాను రా దాచుకరాగా వేగా॥ పోపో॥

వర్ణన॥ వేగమెపోవే - సురగొనితేవే - అమ్మయ్య పోవె బరువడి రావె తడువేలపోవె - నామన వినవె॥ కిడ్క॥

మాటలు. పణతి సైరంధ్రీ జనశిరోమణి వినుము నా తమ్ముడైన కిచకుని సదనమునకుబోయి ఈ గిన్నెలో సురగొనితేవె మధురవాణి పున్నాగవేణి.

దర్వు॥ రత్నపుగిన్నెలోన అతిమధురాపూసురా - జతనముగానూ దేవె అతివ సైరంధ్రి వేగా॥ పోపో॥

వర్ణన॥ పిలచినచాలా - పిలచినచాలా - పలుకవేలా అల గుటమేలా తెలుపవెబాలా - వలువదుహేల - నిలుకడలేలా జే యగ మేలా॥ కిడ్క॥

మాటలు. వజ్రవైడూర్య నీలగోమేధిక పుష్యరాగ మరకత మాణిక్య స్థగితమైన యీ చషకములో మిక్కిలి అమృత తుల్యమయిన మదిర పదిలముగ దేవే మదకరిగమన యిందునిభ వదన.

దర్వు॥ ఘడిఘడియూకూ నోరూ తడియుడిగీ నాదికా- నిడిదిగూడను వేగా కడువడినడుగిడూ॥ పోపో॥

వర్ణన॥ దయరాద - దయరాద - నామీద దయరాద - వేడగ లేదా - కొనియాడగలేదా - నాతో వాదా॥ కిడ్క॥

మాటలు. కడువడిగా నడుగులిడులిడు విడువు నీయడలనున్న అనుమానము నోరు తడియుడిగినది నిడుదిగూడదు తడయనేరదు కడువేగ జనుమూ నామాట వినుము.

దర్వు॥ కురుమతీశునీకృపాశిరమునధరియించీ- నాయవరజునింటికి పో యి - సరగునాసుర దేగా॥ పోపో॥

వర్ణన॥ హరికృప వేగా - హరికృప వేగా - శిరమునబాగా - ధరి యించివేగా - పోగదెవేగా॥ కిడ్క॥

మాటలు. హే కీరవాణి నా మనవాలకించి సుర నీవతి శీఘ్రముగా నమ్మా నామాట నమ్మా.

సైరంధ్రి సుధేష్ణతో అనుట.

దరువు॥ ఏమనవలె నిక ఏమని తెలుపుదు - భూమిపాలు రాణి కీచులివిభునితో॥ ఏమ॥ నీచపు మాటలు కచకుడాడగ - చూచినదా నివిటుదాచగ నేటికి॥ ఏమ॥ నమ్మితీగానిను నేమనములోపల నమ్మినదాన ంటుబొమ్మని పలుకుట॥ ఏమ॥ పరిపరివిధములా - మొరలిడ నీమది - కరుగదుకురుమతీ హరిమెచ్చడీరీతి॥ ఏమ॥

సుధేష్ణ సైరంధ్రితో అనుట.

దరువు॥ మదిరెదేగా పోగాదేవేగా - అతిముదముతో బాగా॥ మ॥ ప॥ పదవేలఅనుజుని సదనమునకు వేగా - సరగునసురదేగా॥ మ॥ యిన్ని దినమూలూ నా గృహామందూ - హితురాలనుకొంచూ నున్న నాతో మాటవినావమ్మ- మగువరోయేమందూ॥ మ॥ పంతమేలాయింతినాతోడా- యింతకులోగానూ - శ్రీయంతదెలుపాగాను వినవికనూ॥ మ॥ తరుణిరో నామాటచేకొమ్మా - తలచెద వికసుమ్మా కురుమతి శ్రీహరిని నెర నమ్మా॥ మ॥

మాట. ఇన్నిదినములు నా గృహమందు నున్నదానవనిన్ని నా హితురాలవనిన్ని అత్యంత ప్రియుబాలవనిన్ని కేవలమున నమ్మికగలదాన వనిన్ని అతిరహస్యమైన ముచ్చట తెలుపనైనది, యెందుకనిన యీ ధాత్రియందు మధ్యపానము నిషిద్ధమని పెద్దలు దూషించెదరు మిక్కిలిగా గోప్యముచేత తెలుపనైనది సైరంధ్రి వినుమూ అతి శీఘ్రముగా జనుమూ.

సుధేష్ణతో సైరంధ్రి అనుట.

దరువు॥ యెటువలెబోదు నెకొమ్మా - నేనెటువలెబోదు నెకొమ్మా॥ప॥ నీచుడైనయాకీచకుసదనము - యెటుబోదునె - యెటుబోదునె॥యె॥ సింహబలునిసదనంబునకు నే - యిమ్ముగ నేపోజాలనే॥ యె॥ పరిపరివిధముల మొరలిడునామది - కరుగదు కురుమతి హరి సాక్షిగనే॥ యె॥

సైరంధ్రి సుధేష్ణతో అనుట.

తగదమ్మా నను బొమ్మానిపలుకూట॥ త॥ ప॥ మగువారోపగతూ నీమందిరమునకునూ॥ త॥ వినలేదాకీచకుడాడుమాటలు వినలేదా - మన మూనకనికరముమానీ యిటులాడగ॥ తగ॥ తొలుతానీయింటా నిలచెవేళలో తొలుతానే చులకాని పనులు నావలనగాదనలేదా॥ త॥ సైరంధ్రి జాతుల వారికెందైనసైరంధ్రి - విరులగూర్చుటగాని సురదేగా భూమ్యమూ॥ తగ॥

అతివారో ఏవ్వరు గంధర్వులుపతులు - హతమొనరించేరు హితవుగాదిది నీకూ॥ త॥ కరుణించూ మనగా నామొరవిను కరుణించూ- విరుబోణికురు మూ_ర్తి హరిమెచ్చ డీమాట॥ తగ॥

మగుడి సైరంధ్రి సుధేష్ణతో అనుట.

దర్వు॥ న్యాయమేమో యిది శ్రేయమా యిటుబలికేది - తోయ జాసనా యేమిందూగూడెనె - నీ వినవే తోయజా॥ న్యాయ॥ న్యాయము గాదూ - న్యాయముగాదు న్యాయ॥ ధర్మముగాదు - యీాయపవాదు - వ్వూరికపోదు - నీదయలేదు - ఏమననీదు - మనుసుకురాదు - యేటు వలెబోదు॥ కిడ్క॥

మాటలు. రాజరాణివైన సుధేష్ణ వినుము మహాక్రూరుడైన ఖలుని ఆలయమునకు నన్ను బొమ్మని ఆజ్ఞాపించితె నాయత్నము లేదు నీవు పంపించేది వుచితముకాదు.

దర్వు॥ అనుజుగృహమునకూ - నన్నునంపబోకుమనుచూ నిన్నూ వేడుకొనియేదా - నీవ్రువినవె॥ తో॥ న్యాయ॥

వర్ణన॥ ననునంపబోకు - ననుచంపబోకు - మనమునసీవ్రూ - యిటులాడబోకు - తెలియదునీకూ - కోపముగాకు - పాపమునీకు॥ కి॥

మాటలు. నీ అనుజుని గృహంబునకు నన్ను బంపించేది న్యాయ ముకాదు నీతమ్ముడు నిను గనుగొనవచ్చినప్పుడు నీవెనుక నేను వొదిగివుం డగా నీతమ్ముడు ననుజూచి ఆడరానిమాటలు బలుకుట వినలేద అమ్మా విరాట్ భూవరునికొమ్మా.

దర్వు॥ మదుగొని తేగానొక్కా_మదవతీ నంపూమికా - సదమాల మతిబోగా - జాలను నే - నీవ్రువినవే॥ తో॥ న్యాయ॥

వర్ణన॥ మధుగొని తేగా - మధుగొని తేగా - మగువను వేగా బంపుము బాగా - తెలిపెదవేగ॥ కిడ్క॥

మాటలు. శంకిలకా నీ యింటిలోనున్న పంకజముఖులలో యిం కావక్క_తిని కొంకక అంపుము నన్ను బొమ్మని బలాత్కా_రము చేసి కోపించి బలుకుట సంభ్రమమా సుధేష్ణమ్మా.

దర్వు॥ కురుమతినిలాయినికరుణగలదా పావనీ - పరిపాలింపూమని ప్రార్థింతునే - నీవ్రువినవే॥ తో॥ న్యాయ॥

వర్ణన॥ కురుమతిహారిని - కురుమతిహారిని - మందరధరుని పాప విహారుని - శ్రీరమాపతిని - నమ్మితిమదిని కొనియాడెదమతినీ॥

మాటలు. కురుమతిగిరి మందిరుడైన శ్రీహరి కరుణాకటాక్షం బునకు పాత్రురాలనైన శరదిందుముఖి పరిపాలింపవలసినది శరణాగత నయి ప్రార్థించెదను మరిమరి చెప్పనేటికి ముమ్మాటికి.

సుధేష్ణ సైరంధ్రితో కోపించుట.

మత్తకోకిల॥ ఉత్తరంబులకిట్లు నే ప్రత్యుత్తరంబులు జెప్పగా - యుత్తరంబదిగాదుమానినియుక్తులెల్ల యుడుంగుమా - యెత్తవేవి స్తళ్ళు తొత్తిన నెంతమంది భుజించిరో - మొత్తమక్క వెనదెల్పుమన్నటు ముందుసామితలాయగా॥

సైరంధ్రి దుఃఖించుట.

దరువు॥ శోకవరాళి॥ యేాలపుట్టించెనో బ్రహ్మ - అయ్యోపాపిజన్మ యేాలా॥ ప॥ చాలాగానాపూర్వకర్మమిలాలాగుండా॥ యేాలా॥

వర్ణన॥ యీజన్మమేలా - పాపిజన్మమేలా - బ్రహ్మకుమేలా - పుట్టించనేలా వుండగనేలా - నిల్వగజాలా శ్రీహరీహేకృష్ణాద్వారకాపురివాస॥

గీ॥ యిట్టిజన్మమేలపుట్టించెనోదాత। మొదటజన్మకర్మ మొనరగూర్చి। పరులచేత భంగపడుమనివ్రాసెనూ - యేమిసేతుకరుమ తీరకృష్ణా॥

వర్ణన॥ రంగరంగరంగా శ్రీపాండురంగా । ఖగతురంగా కరుణాపాంగా నవమోహనాంగా అయ్యోశ్రీరంగా॥ కిడ్క॥

మాటలు. హరిహరి మహాకష్టపుదిన మిదియ పరులవద్ద నుండుటకు సరసిజోద్భవుండు నన్ను సృజించె నెందుకు దుష్టాత్మునిమందిరమునకు పోయిరమ్మని అజ్ఞాపించి కోపించినందుకు యేమందు ఘనతపోనిధులైన మునిజనహృదయమందిరుడైన శ్రీకృష్ణమూర్తికి నాయందు కరుణాకటాక్షంబు లేనందున మానభంగకాలము ఘటించెను కన్నుగవల నశ్రుజాలములు గురియుచు బంగారపుగిన్నె చేతగొని ముంగటికి జనుసమయమున కృష్ణా వాసుదేవ దేవకీనందన నందగోపకుమార గోవింద పంకజనాభ నన్నురక్షింపుమనుచు అంగనాకులమణి సర్పసదృశవేణి.

దరువు॥ కుటిలామంతాలూలోన - యిటులాడగానూ॥ యటులసైరింతునేనేనూ - కుటిలతమధువును తటుకునదెమ్మనుచు - హాటముసాధించె యింకెటులసుధేష్ణా॥ యేాలా॥

వర్ణన॥ యీసమయమునా - నేసైందునా - యెవ్వరితోన తెలుపుదుగానా - విధికృతమునా - తెలియాగానా॥ కిడ్క॥

క॥ నాసరివారిలోవాడిటు । జేసిన అపకీర్తికింక చింతలవలసెన్।
మోసమొనర్చెసుధేష్ణయు । భాసురకురుమూర్తిరమణ భక్తోద్ధరణా॥

వర్ణన॥ దేవాదిదేవా । మహానుభావా - నన్నుబ్రోవా నీవెకావ॥ కిడ్క॥

మాటలు. నేనేమిసేయుదు పూర్వమందు యెవ్వరి కేమిదోషంబు గల్పించినానో ఆసంచితము నేటికి అనుభవించనాయెను దేవా దివ్యప్రభావ.

దరువు॥ యెవరితోదెలుపూకుందూ - యివ్వాళలోనిందూ - అవధీలేదింకానిందూ - ఆవనిపాలునిరాణి కరుణలేదిందూ - దివిజాధీశ్వర కృష్ణాదిక్కు నీవిందూయాలా॥

వర్ణన॥ శ్రీవాసుదేవ - మహానుభావా - నన్నూబ్రోవా - తెలియగలేవా - రాగం॥ శ్రీహరి॥

క॥ ఇంకెవ్వరితోదెలుపుదు । పంకజముఖిరాజపత్ని పగసాధించెన్ ।
సంకటముదోచమేనున । వెంకటరమణాసుకరుణ వేతోద్ధరణా॥

మాటలు. యీ సమయమందు యెవ్వరితో దెలుపుకొందును బొక్కగానని పామురీతినైతినిగదా దేవా నాపై కరుణలేదా॥

దరువు॥ కురుమతీశ్రీహరునిదలచీ - మరుగూననిలచీ - గురిగా సూర్యునీజూచీ కరమూలూమొగచీ - కరుణాతోబ్రోవూమనుచూ సురగిన్నెతాగొనుచూ॥

వర్ణన॥ ఎవ్వరితోను - దెల్పగలేను యీవ్వాళలోను - మందరపోనూ - సుధేష్ణాను - కోపముతోను పలుకగాను॥కిడ్క॥

క॥ కురుమతిహరియని దలచుచు । మరుగున తానిలచి సూర్యమండలవర్తిన్ । హరితాప్రార్థనజేయుచు । సురచషకముచేతబూని సుదతియు వెడలెన్॥

మాటలు. యీ దినమందున యిత్యాది దరిశనము లేనందున హరి సర్వాంతర్యామి అనే న్యాయముగా సూర్యమండలమధ్యవర్తి నారాయణ స్వరూపు డని సూర్యుంజూచి కరములు ముకుళించి నమస్కరించి కురుమూర్తి హరినిదలంచి నరుగుచున్న సమయంబున కీచకుండు సైరంధ్రి రావడం గనుంగొని బహిద్వారంబున నిలుచున్న వానిం గనుంగొని సైరంధ్రి దుఃఖించుట.

దరువు॥ యేమి సేతునమ్మయికా హీతవుమాలి గీచకుడూ - కుటిల మమదిదలచి వాకిటిలోనిలిచెనూ॥ యేమి॥

వర్ణన॥ నేనేమిసేతు - నేనెందుబోదు - యంతకునోర్తు - శిగ్గెటు దాతు - దెవ్వరుబ్రోతు॥ కిడ్క॥

మాటలు. యేమిసేతునమ్మ యిందుకు వుపాయముతోచ దాయను నారావడం గనుంగొని నీచాత్ముండై కీచకుడు కుటిలమనస్కుడై బహిద్వారంబునందు నిలచియున్నాడు దుండగీడూ.

దరువు॥ మదిరకొరకువచ్చి వీనీసదనమందుభంగ మొందా - మొదట బ్రిహ్మదేవుడు నానొదుటవ్రాసెనో॥ యేమి॥ ప॥ సురకై రాగా-చూచియు వేగా నీచుడుబాగా - వాకిటిలోగా దాచుకొనగా - దెరపుగానా॥కిడ్క॥

మాటలు. నరవరాగ్రిణియైన విరాటభూవరుని భార్యామణి మరుగు చేసి యనుజునింటిలోగల సరసమైన అతిత్వరితముగా దెమ్మనిపంపి నందున దుర్మార్గుని మందిరంబునకువచ్చి చిక్కుబడి పరిపరివిధంబుల దురవస్థం జెందమని పరమేష్ఠి నానొదుట వ్రాసెనేమోకదా హే భగవంతా రుక్మిణీకాంత.

దరువు॥ మరలపోదునంటినేని - మచ్చరించుయాసుధేష్ణ - తరముగాదుయింటనుండా - తగదుపొమ్మనె॥ యేమి॥

వర్ణన॥ హేభగవన్తా - రుక్మిణీకాంతా వరశ్రీమన్తా - కరుణాస్వాన్త - నా మొరవింత - తెలియవింత - యీశ్రీమాంతా - గలిగెను చింతా॥ కిడ్క॥

మాటలు. వెనుకకు తిరిగిపోతినాయన గనుంగొని సుధేష్ణ మనము గాకోపించి నామందిరంబున నుండకూడదని నిందించి నిరాకరించితే యెందు బోగలను కృష్ణా ద్వారకావాస సుజనమనోల్లాస.

దరువు॥ దరియుదాపులేనిదాన - దైవమానను బ్రోవ నీవె - కురుమతిశ్రీగిరివరేణ్యాకోరి మొ్రక్కెదా॥ యేమి॥

వర్ణన॥ దరియూదాపు - లేదికప్రాపు - యింతయుదాపు - యేసతి నోపు-కుటిలునిమాపు - గొనకొనిసేపు॥ కిడ్క॥

మాటలు. దరియుదాపులేనిదాననై పరితపించి పురిలొ చిక్కుబడిన పక్షిచందంబున పట్టుబడి మొరబెట్టుచున్నాను నేను అనాథను ఆదరింపవలసినది కరుణాపయోనిధి.

కీచకుని మాటలు. వారణము నడుకతొ దూరమున రాగా గని నారీ

మణినిచూచి కోరికెఫలియించెనని చాలా సంతోషమున ద్వారంబున నిలిచి నారీవయ్యారి, సుకుమారి సుందరీ రాయని కీచకుడు మోహితు డాయెను.

కీచకునికి సైరంధ్రికి వాదం.

దరువు॥ సుందరిసిరు లొందవె నా మందిరామందూ - నామంది॥
పల్లవి॥ యిందువదనకుందరదన - పొందుము అను వొందనాతో॥ సుం॥
వర్ణన॥ సుందరియింది॥ సుం॥ నన్నూ బొందూ - సౌఖ్యమునొందూ నాగృహమందూ - వుండుమిఇందు - అనుదినమందు-తలచెదనందూ॥ కిడ్క॥

మాటలు. హేసుందరీ మందగమన చంద్రవదన వురగవేణి చిగురాకు బోణి ముక్కంటి కంటినుండల జేగొంటుపడని తుంట విలుకానిచేతి చిలుకా పలుకుము సుధలొలుక.

సైరంధ్రి దరువు॥ చెల్లదునీవన్న పలుకులెల్ల విడువిడూ - కల్లగాదు నాప్రాణవల్లభుడుల్లనేతురు నిజముగా నిక॥ చెల్ల॥
వర్ణన॥ వినువినరోరి॥ విను॥ దుష్టాచారి - రామునినారి - సీతనుగోరి - రావణుడోరీ - చెడెనువారి - నాపతులోరీ - బల్లిదులోరి - తులువవువారీ॥ కిడ్క॥

మాటలు. వరె దుండగీడ మెండుబలుకకుండుము యీ భూమండలమందు నాపతులు గదాదండ పాండిత్యమునందు భుజబలోద్దండ ప్రచండ శిఖామణులు నీకండగర్వముచేత బలుకబోకు. నీతుండము ఖండించి చండాడక విడువరోరి దుష్టా పరమ పాపిష్టా.

కీచకునిదరువు॥ నన్ను బొందినసౌఖ్యమూ వున్నదియాధిక్యమూ- వన్నెలాడినిన్ను విడువనన్న మాటది నిక్కమూ॥ సుంద॥
వర్ణన॥ తాళగజాలా - తాళగజాలా - నిల్వగజాలా - యిది నీకుమేలా - ననుబొందుబాలా - యికజ్యాగేలా - సైపగజాలా - వోర్వగజాలా॥ కిడ్క॥

మాటలు. హే మత్తగమన నాతో పొందియుండుటవలన సౌఖ్యము గలదు నిన్నిడువబోను నిక్కము చిత్తజుచేతి నుత్తమాస్త్రము వొత్తుటచేత చిత్తము తత్తరించుచున్నది నాతో కూడవలసినది.

సైరంధ్రి దరువు॥ దురభిమానముడుగరా - గర్వముతో చెడకురా - మరువకయి త్తరినిబ్రోచు - కురుమతిహారియుగలడు॥ చెల్ల॥
వర్ణన॥ దురభిమాన॥ దుర॥ దుర్మదమూనా - ఇటులనగా యిదిహితమౌనా మానాహీనా- యేమిటుదగునా - యిఘనీతోనా-మాటాడేనా- నామనవినినా - బ్రతుకుదుగానా॥ కిడ్క॥

మాటలు. వరెమర్మదాంధ నీదురభిమానముడుగు వులికిపడకు గర్వ ముతోంచెడకు అనాథరక్షకుండైన కురుమూర్తి హరి గలండు వూర్కొ వుండూ.

కీచకుని దరువు॥ ఉడుపానకడు ముదమున నొనగూడుము నాతోడ ను - పడతీనాయడగలధన - ముడుగకనీకిడుదునూ॥ వుడు॥

వర్ణన॥ వుడుసతివదన - వేడజాలుదునా - పడతులలోన - ప్రౌఢ వుగానా - కడుమోదమునా - వేడితిగానా॥ కిడ్క॥

మాటలు. వారిజానన నీసౌందర్యము జూచి నామనస్సు నిల్వనోపదు నారీమణి నన్ను చేరియున్నట్టాయన యీధారుణి సాంరాజ్యమంతయు నీదె గద బాలా యింత జ్యాగేలా.

దరువు॥ జగమునుతగమోహింపగ చిగురాకడిదము బాకున - పగచే విదికెక్కవగా - మగువానిను సృజియించెను॥ వుడు॥

వర్ణన॥ చతురాననునీ॥ చతు॥ ప్రతినేబూని - రతిపతివానిగూర్చెను గాని - మదగజమాని - విడువగలేని - మగువావాని॥ కిడ్క॥

మాటలు. యీజగతియందు అత్యాధికులైన విటులకు మనస్సుభేదించును నీచూపుస్వరూపమనె మోహనాస్త్రము నామనస్సుకు తగినదాయను హరిహరవిరించి శక్రాదిదేవతల భార్యల సౌందర్యముకన్న హెచ్చుగా తోంచబడుచున్నది మన్మధుజ్ఞాతి మత్సరముచేత బ్రహ్మపై మారొడ్డి నిన్ను జగత్తు భ్రాంతిబొందించు రీతిపుట్టించినాడేమో ఇంతేకాక నన్ను భ్రాంతి బొందించేకొరకు నిన్ను నిర్మించినాడో లేక యీ జగమెల్ల మోహించవలె నని సృజించినాడేమో యిందుకు నెటుదోచదాయను యింతీ దీర్పవే నామనోభ్రాంతి.

దరువు॥ చిలుకలవలే పలుకులు కోకిలములబోల్ సుస్వరములు కలువాకన్నులు - తెరచిజూచిన నిలువోపను॥ వుడు॥

వర్ణన॥ కలువలబోలు - కలువలబోలు - కన్నులుజాలూ - చిలు కలబోలు - పలుకులుచాలు - జగములుబోలు - నడుకలుచాలు చెవ్వుల బోలు - శ్రీకారములు - చీమలబారు - చెలినూగారు - చెలి నీకురులూ- తుమ్మెదగములూ॥ కిడ్క॥

మాటలు. వజ్ర వైడూర్య హేమలంకృతంబైన భోగమందిరంబు నకున్ జనవలె నిన్నుగూడవలె సుఖించవలె వేగరావే సుఖించగదవే.

దరువు॥ మరిసరిపీరిశరములునా వరహృదయము జొరబారగ తరుణీ మణి తరమానా ధరకురుమతి హరి యెరుగును॥ వుడు॥

నని చెప్పిన నహుషుడు ఆమాటలకు సంతోషించి సప్తఋషులరావించి అందలము వారికందలమునిమీద మోయించుకొని శచీదేవి మందిరమునకు బోగా మునులకు గోపంబువచ్చి భూమిమీద అందలమువైచి శాపమిచ్చిరి అందునుంచి అజగరుడాయను వినుమూ వెస తెలుసుకోనుమూ.

దరువు॥ సుతసహోదరాభట యుతముగరావణుడు - హతుడాయను రఘుపతిసతికోరకై॥ తరా॥

మాటలు. వరే కుచ్ఛితమతీ వినుము. శ్రీరాములభార్యయైన సీతాదేవిని రావణుడు గొనిపోయి సుతబంధు మిత్రాదుల యుక్తముగా హతమాట వినవా దుష్టా పరమపాపిష్టా.

దరువు॥ పరమపతివ్రతగురుతుదెలియక - మొరగిన కురుమతి హరి శిక్షించును॥ తరా॥

మాటలు. పరమపతివ్రతలైనవారి గురుతులు తెలియక యిత్తెరంగున బలికిన కురుమతికి గిరిమందిరుడైన హరి నిన్ను శిక్షించును నన్ను రక్షించును.

కీచకుడు సైరంధ్రితో అనుట.

దరువు॥ విడువజాలనేనీతి నుడువన్యాలనే - బడిబడి యిటుబలుకగనే విడువబోనుపడతినిన్నూ॥ విడు॥

మాటలు. పడతీ యీపుడమిలోపల నీతిశాస్త్రము లుగ్గడించి బిడియముడిగి నాయెదుట నుడువగానె నిన్ను విడువబోను కుందరదన రాకేందువదన.

దరువు॥ చాలగమదిసోలెనె బతిమాలినగానీ - పాలుమాలినయుక్తులునా - మోలదెలుపనేలచాలు॥

మాటలు. మదుని విరశరములు నా యురమునందునాటి పరితపించగా వెరచి కరములుమొగిచి సురతక్రీడకు అనుకూలింపుమని వేడగాను పరస్త్రీనని పతివ్రతనని పాపమనిబెదరించగా నేవిడుదునా కడువడిగా చంకనిడుకొనిపోయి నామందిరమందు నీతో రమింతునుమ్మా మనసులో దెలుసుకొమ్మా.

దరువు॥ సిడిముడిగొనికడువడిజని - పడతినపుడుపుడమిగెడుప - నదరకుమని రపి భటులటుపిడిపించిరి యడచిరతని॥ విడు॥

మాటలు. పరస్త్రీ బొందుటవలన పాపమని నీతులుగ్గడించితివి పూర్వ కులవృత్తాంతంబు దెలుపగాదగదు మొగవాండ్లకు బలాత్కారమే సద్ధర్మమే సరి హరిహరాదులకైన చెల్లినది ఏలాగంటె పదహారు వేల గోపికా స్త్రీల తో బొందిన శ్రీ కృష్ణమూర్తికి యోగ్యమే దారుకావనమున మునిభార్యను బొందిన సాంబమూర్తికి కొదవేమి అయిన మొగవాండ్లకు బలాత్కారమే చెల్లినది భామ సద్గుణశ్యామ.

దరువు॥ మొరయుమేనిధూళినీదు దొరయకన్నుగవలతోడ - ధరణీ శుని సభకేగెను కురుమతి శ్రీహరినిదలచి॥ విడు॥

సూర్యదూతలు కీచకునితో అనుట.

మాటలు. వరెవరె పరనారీమణిని హరిహరీయని మొరసేయగా దురమునతరిమి పట్టుటకు నీ తరమా భరమా దుర్మార్గా నీవరగర్వమణంచు టకు కరకంతుడు మమ్ము బంపించెను వినుమా కీచకాధమా ధట్టించి రొమ్ముపగుల దన్నెదము నీచా మేమనేది సాచా.

దరువు॥ పుడమికిపడగెడ పెనుపడతుకనూ - వేగనడతుము పట్టుడీ రోరిఖలునీ॥ పుడ॥ అంటాగూడుము యింకాదెలియా - వినుతుంటలు జేతు ముదిబ్బలయా - మంటాలమారీకి హర్షాము గావించి - కంఠాముదెగ వేయకుంటె ముంతురుకార॥ పు॥ వనజాక్షి ధ్వనియుతావినగా - మముదిన కారుడంపించెను త్వరగా - మనుటాబ్వెసైయుంటెమగుడనింటికినేగూ అను మానించితివేని గొనిబోదుము యమపురికి॥ పు॥ హరిసర్వాత్మకుడాని యన వాదిభరితుడైయుండూటగనవా - కరివరదునిప్రహ్లాదుని మొరవిని మును రక్షింపడె - తరుణీమణిబ్రోవగ యీ కురుమతిశ్రీహరిజాలడె॥ పుడ॥

మాటలు. వరేమూర్ఖా సైరంధ్రి మొర నాలకించి శ్రీసూర్యాంతర్యా మి ప్రేరేపణచేత మమ్ము బొమ్మని యాజ్ఞాపించెను నిన్నడంచుట యాశ్చ ర్యముకాదు నీకు విధిప్రేరితము వేరేయున్నది యింతలో నీవు యమపురి కేగెదవు వినుమూ నీత్రోవ జనుమూ.

వ. ఆ సమయమందు కీచకుని బెదరించి సైరంధ్రిని పట్టుకున్న రెట్ట విడపించిన సైరంధ్రిత త్తరముచేత విరటునిసభకు పరుగెత్తిపోయిన సూర్య దూతలు తమనివాసంబులకు నేగిన కీచకుడు సైరంధ్రిపై మోహముచేత దుఃఖించును.

దరువు॥ యెందుబోయెనో చెలియిందు లేదూ॥ యెం॥ ప॥ బాలాగుణ జాలా-సుశీలావిరిగోలా - యిందూలలేనుమరి॥ యెం॥ యింతీ పూబంతీ

మరుదంతీ - చామంతీ - సంతానముతో కాంతు కేళిగూడ॥ కెం॥ మరుడూ తస్కరుడూ - విరిశరుడూ - పామరుడూ - నగ్గరుగ జేసెమరి॥ యెం॥ మతినీకురుమతిని శ్రీహరినీ- నామదినీదలచుచునుంటిమరి॥ యెం॥

వ. విరాటుని సభలో కంకార్యులతో సైరంధ్రి తన భంగబాటు దెలుపుట.

దరువు॥ కానననయ్యో యెవ్వరీ - తోనుదెల్పగబోదు భూవరా - కా॥ కన్నవారలూలేరూ - కన్నులుమూసినారూ - నన్నుకాలదన్నా గనుచు స్నరీ సభకులెల్లా॥ కాన॥ ఆడబిడ్డలానుగన్న - ప్రౌఢులెవ్వరైనా నేడూ - జూతురుగానీ కూడదసజాలరైరి॥ కాన॥ ధర్మాధికంకార్యులూ - వోర్పుతో నుండూటాలూ - దుర్మార్గునణపజాలూ - కురుమతిశ్రీహరిగలడూ॥ కాన॥

మాటలు. ధర్మజ్ఞులైన కంకార్యులు రాజసముఖమందుండి నాయొక్క పరితాపంబు చూడక మాటలాడక యున్నారు వారికి నాయందు కృప లేనిదాయెను పరమేష్టి నన్ను పుట్టించె నెందుకు యీ శ్రమపడే టందుకు.

ధర్మరాజు సైరంధ్రితో అనుట.

దరువు॥ విడువిడుపడతి కోరికలుయింకా పుడమీశునెడనీ నుడువులూ జాలూ॥ విడు॥ జనములు సుఖదుఃఖములనూ పూర్వమునజేసీ సంతాతా మనుభవింపుచునూ - జననమరణములనొందుచునూ - యిట్లు వనజాసనుని చేతవ్రాయుపోకేనూ॥ విడు॥ ముందూహరిశ్చంద్రానలులు పురంధరాధిపుడు చంద్రాహాస్యాడూ పొందరే యిడుమూల నపుడూ పాండుసునందు డింద్రా ప్రస్థంబూనజూడూ॥ వి॥ మరియూదగాదు యీసభనూ చాలాపరిపరివిధ ములా మొరలుబెట్టుటనూ పరమపతివ్రతలకునూ యింకాకురుమూర్తిహరి బ్రోచు మరువాక యికనూ॥

మాటలు. హే పడతీ రాజసముఖమందుండి మిక్కిలి వదరుట మరి యూదగాదు నీవల్లభులెల్ల శ్రీహరికి సమ్మతమైన వారలు వినుమూ యిచట నుండక జనుమూ.

భీముడు విరటుని సభకు వచ్చుట.

మాటలు. మహిమెల్ల సదృశుడైన భీముండువచ్చి సఖినిజూచి హుంకరించి భటులోత్కటభృకుటినిటలమున ముడిబడునటుల సంఘటించి కటి

తటిపుదర ఘర్షణంబొనర్చి కన్నుగవ కెంపుసొంపెసగ మిన్నరసిచూచి మల్లా శ్రమచేతనిలచి దుర్మదాంధుడయిన కీచకునికులము నిర్మూలముచేయు తలం పున విశాలశాఖలచే యుక్తమయిన పెనుమ్రాకునుచూచి పెరుక నాలో చించగా ధర్మరాజుజూచి భీమునకు కనుసైగజేసి యిట్లనియె.

ధర్మరాజు మాటలు. వరెవరె రాజ సేవకులలో మిక్కిలి మంద మతులైన జనులారా! వినుడు వలలుడీయెడ పాకముకొరకు దహించుటకు కాష్టములు లేనందున చెట్టుబట్టి వేళ్ళమట్టుగా పెకలించుకొరకు వచ్చి యున్నాడు వీనికి సంఘటించివున్నది మహాకోపము యిట్టియెడల వట్టికట్టె లు దెప్పించియిచ్చి సమ్మతిమొనర్చుమని పరిచారకులకు చెప్పి అంపగా భీముడువిని వెనుకకు తిరిగిపోగా.

సైరంధ్రి దుఃఖించే దరువు॥ హరిహరియిక యెవ్వరునన్ను నెరిగష్టపు దినముందూ - మొరవినియెడి వారెవ్వరు లేగిందూ - హరిగతి నీవందూ॥ హ॥

మాటలు. పన్నగశయనుడు పాల్గడలికూతురు పతియైనవాడు నాయొక్క ఘనమైన ఆపత్తును పరిహరింపరాదో అనాథ బంధుండనే బిరుదు లేదో.

దరువు॥ కడుదుర్యోధనుసభనూ - విడిపించిరి వలువలనూ హాహా అడివిలో సైంధవు డొడిగొని పోవుటనూ - చెడుకీచకుడిటనూ॥ హరి॥

మాటలు. యీముగ్గురినుంచి బహుబాధతోచబడెను యేలాగనిన కురుపతి సభలో వలువలు విడిపించెను రెండవసారి దుర్మార్గుడైన సైంధ వుడు శిగబట్టుక యీడ్చుకొని పోయెను మూడవసారి యిక్కడ కీచకుని చేత కష్టమనుభవించనాయను యిందుండ దగదు హే కృష్ణా! వినుమూ కృపాకటాక్షము గనుమూ.

దరువు॥ మమతయుమానెనో ధర్మజుడూ భ్రమలుడిగెనో యర్జునుడు హాహా॥ సమయముగాదనె భీముడు నిపుడూ సమబుధనృపుడు॥ హరి॥

మాటలు. ధర్మహాని కాగలదని యుధిష్ఠిరుండుకోపించె అన్న యా జ్ఞచే భీముండుతిరిగి వెనుకకు జనెను. కిరీటి మరచెనో నకులసహదేవాదులు యిరువురు ఖలునిసముఖమందుసిలచి మాటలాడజాలరు బ్రహ్మాదుల కధి కుడైన పరబ్రహ్మారు యెందుకు దయరాదో కృపాకటాక్షము లేదో.

దరువు॥ మరచిరిమత్పతులూ - యిరవొందెను దుష్కృతులూ - కురుమతి హరి కెరుకగునా సంగతులూ - గురుతరమగు వేధలూ॥ హరి॥

మాటలు. ధర్మజభీమార్జున నకుల సహదేవాదులైన నాపతులు నాయందు కృపాకటాక్షము లేనందున దుర్మార్గులచేత అనేక బాధలు నొందనాయెను కురుమతి గిరివర మందిరాధీశ్వరుడైన శ్రీహరికే తెలుసును నాయొక్కసంగతులు యిదియేమో చిత్రమూ దైవయత్నమూ.

వ. ఆ సమయమందు ద్రౌపదీదేవి భీషణచిత్తయై స్వస్థలంబునకు బోయి నిదురించుచున్న సుధేష్ణను మేలికగావిన్చి జరిగినవృత్తాంతంబు సవిస్తారంబుగా దెల్పగా నామె దుర్మార్గుండైన కీచకుని బిలిపించి శిక్షింప చేసెద ననిన తాపోపశమనంబుగాక భీమునితో తనభంగపాటు దెల్పవలెనని యోచించుచున్న సమయంబున సూర్యునితోడ తన దూత లేతెంచి సింహాబలుని యుద్ధవృత్తాంతంబునివారించి యాజ్ఞచేవిని విడిపించిన వృత్తాంతంబు తెలిపినంతలో సూర్యుండు అరుణకిరణుండై కీచకుని చూచిన మాత్రమున దోషమేతెంచు నని యోచించి యీమండలంబు ప్రదక్షిణంబుచేసి ఆ దోషము నివారించుకొనవలెనని పశ్చిమదిగ్భాగంబున నస్తాద్రికేగెను అట్టి సమయంబున సింహాబలుని మహాదోషంబు దిఙ్మండలంబు వ్యాపించెనో యనగా గాఢాంధకారంబువ్యాపించెను సన్మార్గమందు ప్రవర్తించు పుణ్యపురుషులకు సర్వదోషంబులు జెందనివిధంబున నక్షత్రంబులు ప్రకాశింపగా పురజనంబులు రద్దిలేకుండ నిదురించుచుండగా సైరంధ్రి స్వస్థళంబు విడిచి జనె భీముని వంటశాలలో గనె.

దర్వు ॥ తెలిపెదా యీజాడనూ - భీమునితోడనూ ॥ తె॥ ప॥ కృప గలదని యానృపసతికీ నే - నుపచరింపగా కపటమొనర్చెను॥ తెలి॥

వర్ణన॥ తెలిపెదజాడ ॥ తె॥ భీమునితోడహాహా - నా మొగనితోడ - కీచకునిజాడ - శమనునితోడ॥ కిడ్క॥

మాటలు. అపారవారమైనకృపగలదని నృపవిరాటుసతికి నుపచారమొనర్చుచుండగా కీచకుడువచ్చి నీచవాక్కు లుచ్చరించి యామచ్చకంఠిని పచ్చవిల్తుకేళికి వచ్చునట్లు సేయవలసినదని మిక్కిలి అక్కరతో గూడ బోధించి పోయినపిమ్మట సుధేష్ణవుపాయముచేసి అనుజునింటిలో సురగొని రమ్మనగా తరముగాదని పలువిధంబుల మొరలిడినా వినక బలాత్కారము చేసి యిందుండవలదని పొమ్మని కోపించిన మీాద బంగారపు గిన్నెచేతగొని ఖలుని మందిరమునకు పోయినంతలో దుర్మార్గుడైన సింహాబలుడు అడ్డగించగా గిన్నెపారవైచి తిరిగి రాగా వెంటదగిలి కురులు బట్టీడ్చిన భాస్కరుని

దూతలు విడిపించి పోయిరని వాతాత్మజునితో బోధించెద నా పగ సాధించెద.

దరువు॥ ఆ మహాక్రూరుని నామమడచి నను - ప్రేమతో బ్రోచెడి యీ మహాత్మునకు॥ తెలి॥

మాటలు. ఇంతేకాక ఆ మహాక్రూరు నడంచుటకు దుర్వారభుజ బలపరాక్రమవిక్రమ సోముడగు భీముండు చాలబోలునని నిశ్చయమంది చక్కగా దెలిపెదను పురికొలిపెదను.

దరువు॥ శిరివరుడగు శ్రీకరిమతిహారికి పరసేవకుడగు మారుతాత్మజుతో॥ తె॥

మాటలు. మిక్కిలి భగవదనుగ్రహము గలిగిన మహానుభావుడు పరమభాగవతోత్తముల చరణసేవానిరతుడు దివ్యజ్ఞానధురంధరుడు శ్రీమన్నారాయణ దివ్యనామంబు తన హృదయమందు నిరంతరము ధ్యానించు పవిత్రమానసుండైన మహానుభావునితో గూడ తెలిపెదను యీ జాడ వేడుకతోడా.

(సైరంధ్రి భీమునితో అనే దరువు.)

కోవిదనుతమారుతాత్మజా - నన్నుబ్రోవుకరుణాతో మహారాజా - ననుగనుగొనలేదా కీచకుడొనరించిన బాధా మనమున దెలిసినదదిగాదా నన్నూ॥ కో॥

వర్ణన॥ వినురాజా - వినురాజా - దినకరతేజా - కవివరభోజ - కల్పకభూజా - వినుమహారాజా॥ కిడ్క॥

మాటలు. హేప్రాణేశ నామనవి వినవలసినది కడువడిగా నావెనువెంబడి వచ్చి పుడమిపై బడద్రోసి తన్నగ రవిభటులు విడిపించిరి తెలసినేడు కరుణజూడూ.

దరువు॥ నాకేవురుపతులూ త్రిలోకము లెరుగుటాలూ - గైకొనకుండితె మెచ్చురుబుధులూ - నన్నూబ్రోవుకరుణాతోమహారాజా॥

మాటలు. యీ భూమండలంబందు వక్కసతికి వక్కమొగడు గలుగుటచేత అతిప్రీతితో పోషింతురు నావక్కదానికి వుద్భట పరాక్రమము

గలిగిన యేవురు పతులుండియు నాకుభ ర్తలో లేక వ్యర్థులో యే మాయ మీశౌర్యము కీచకునికి గలిగె ఆధైర్యము.

భీముని మాటలు. అవునవును తప్పుగాదు నిజమాడితివి నారీమణి యీనవఖండపృథివిలోనున్న సురనిలయమందు పాతాళంబులోగల వుద్భట పరాక్రముల జయించిన వారలము రిపుతిమిరమార్తాండ సదృశులైనవార లము అనాథుల మరుగుజేరుటవలన వ్యర్థులమగుట నిజమే సరి విడువవే యీంపొద్దటినుంచి నలుగురికే భార్యవై మెలగుము మలయజగంధి జనులు మేలుకొనియుందురు హే కోమలాంగి ఆఖలుండెవ్వడో నాకుతోచదు రాజ పత్నియైన సుధేష్ణతో దెలుపుకొనుము ఆమె ఆఖలుని బిలపించి శిక్షింప జేయును మిక్కిలి రంతుసేయబోకు అవివేకులుందురు సందేహింతురు విను యిక్కడ నుండదగదు జనుము యిదిగాక కరిపురాధీశ్వరుండైన కురు పతితో జూదమాడ నుచితముగాదని నుడివితిని వినని వాడాయను యుధిష్ఠి రుండు దుర్మార్గుండైన దుర్యోధనుండు నిన్ను భంగపెట్టగ ఆసమయమందు నూరుగురి దుర్యోధనాదుల దునిమివేయవలెనని యోచించగ ధర్మరాజు కనుసంజ్ఞ సేయగా వూరకనే వుంటిని వనవాసమునవున్న సమయమున సైంధవుడు నిన్ను చంకనిడుకొని పోవుసమయమున వాని కీటడంగించితి నిన్న నీకొరకు విరటునిసభయందున్న పెనుమ్రాకు బెరకి కీచకకులము నిర్మూలంబు సేయుదమని యోచించుచుండగ ధర్మజుండు మరుగుమాటలచేత వెనుకకు బంపించెను యింకా వినుమా యిక్కడనుండక జనుమా.

సైరంధ్రి భీమునితో అనుట.

క॥ అతివిక్రమశూరుడవని । ప్రతివీరుల నడచునట్టి ప్రభలుడవని నే
గతిమాలి దెలుపవచ్చితి । బ్రతుకేటికినాకు భీమ ప్రభలస్తోమా॥

క॥ తిండికి మిక్కిలి ఘనుడవు । భండనమునకొరతగావు బ్రాహ్మణయిండ్లన్ ।
బండెడుకూడెత్తుకతిని । కండలుబెంచుకొనినీవు కదలవు భీమా॥

దరువు॥ మునుదుర్యోధనుడూ - మీదొరతనమునుగొనెఘనుడూ - విను మముబ్రోచు కురుమూర్తీశూడూ॥ నన్నూ॥

మాటలు. యతీశ్వర నపుంసక పశుపాలక అశ్వశిక్షకులైన వార లకు శాశ్వతైశ్వర్యయుక్తములైన యీచతుస్సముద్రపరియంత భూమండ లము పరిపాలింప యోగ్యులుగారని అల్పులతో భుజపరాక్రమము జూపుట సామాన్యమని యోచించి దుర్యోధనదుశ్శాసన శకునికర్ణులు జూదమాడి

సకలరాజ్యము గ్రహించి మిమ్ముల వనవాసమున కంపించిన వారలైరి గాక మీయందు దుర్వారపరాక్రమ విక్రమశక్తియుక్తిగలిగియుండిన నీభూమండలము పరులపాలు గానేరదని తోచబడుచున్నది యిదిగాక కపటసన్యాసులకు వంటలవాండ్లకు పశుపాలకులకు అశ్వశిక్షకులకు భార్యనై బ్రతుకుటకంటె దాసిగలవారింట దాసినై వుండుటమేలు వినుము భీమా భుజబలపరాక్రమ రామ.

భీమునకు కోపమువచ్చి సైరంధ్రితో ననుట.

మాటలు. హే కుందరదన నీవన్నమాటలువిని కోపము సంధించెను వుదరమందు అగ్నిప్రజ్వరిల్లినట్లు తోచబడుచున్నది ఆమందమతి ఖలుండెవ్వడో చూపుము యీసమయమందు పట్టిబంధించి గదాదండముచేత మొత్తి విడుతును సింధుశయనుండైన శ్రీకృష్ణమూర్తినిదలచి తెలుపుము వేగా బలుకుము.

దరువు॥ నోడవుపడతుకావా సీతడవుసేయకా - కుడియెడమలమడి మెలమెలపుతోపుడమిగెడపి మడియజేతు॥ నోడ॥

మాటలు. హే పడతుకా నీనోడవులు వినిన కోపమడరెను తడయబోను వానిపుడమినడచి పొడిపొడిజేసెదను కాలరాచెదనూ యుధిష్ఠిరుని యాజ్ఞా పారవారంబున తరించితివి అజ్ఞాతవాసముభంగమైనభట్టాయన మరల అరణ్యమునకు దుర్యోధనుడు బంపుననే భయము ధర్మజునకు గలదు యిక్కడ కీచకుని వధించినపిమ్మట కౌరవాదుల పుత్రమిత్ర సహితంబుగా తెగటార్చి కాలుని పురంబునకు పంపినపిమ్మట మనకు శత్రువులు యెవ్వరుగలరు నేడు తెలసి చూడు.

దరువు ॥ విడువిడునీభయము నేడుఘడియలోనేనడతుచూడు॥ నోడ॥ కురుమతిగిరివరునిచరణ స్మరణజేతునెరవధింతు॥ నోడ॥

మాటలు. తరుణీమణి తెల్లతెల్లనైయ్యె దిక్కులు కలకలమని పలుకజొచ్చెను పక్షిగణంబుల్లు అల్లనల్లన యుడుగణంబులు మాశినట్లు తోచుచున్నవి కలకొలదిగా కుక్కుటంబులు కూయదొడంగె హేసఖీమణి నీనేర్పుచేత ఆ ఖలుని యీనాటకశాలకు ఉపాయముచేత బిలుచుకరమ్మా జాగ్రతగ బొమ్మా.

వ. ఆ సమయంబున ద్రౌపతిదేవి భీమునివాక్యంబులు విని సంతోషించి కీచకుని సదనంబున కేతెంచి కీచకునిగని సైరంధ్రి యిట్లనియె.

దరువు॥ మనసుగ్గలెను రానీకుందూ నినుబొందగానిందూ॥ మ॥ స॥ మును నేనునినుగనుగొనినప్పటినుంచీ - మనశిజవిరహవేదన బొంధనాయను॥ మ॥ అనుమానించకుమానానందూ ఇకనైనయేమందూ అనుకూలించెను రానేడిందూ - యికతడయాకముందూ- జనములెవ్వరికిని గనుపాడరాకుండ జనుమాగరిడికిని॥ ము॥ నిలుపజాలని మోహమాయా - మన్మథునిమాయా- వను వేమొహగవశమాయ- తెలుప రానిదాయ- వలపునిలుపుటకు నావశము లేదాయ తలచితెనామది తల్లాడపడనాయ॥ మ॥ నన్నూ బొందినమీదానీవు- అన్యసతులగైకొనవుకన్నులెత్తీచూడబోవూ యింకానన్నుదలచేవూ- మెన్ని దెలుపునుమహోన్నతికురుమూర్తినున్న శ్రీహరితోడు॥ మన॥

మాటలు. వరే కీచకా నామనవి వినవలసినది యేమనగా నీమీద భ్రమచేత విరహవేదనచే దేహము పరవశమయినది మనసులో అనుమానించక గరడికిపోదము రారా అక్కడస్థళము విశాలముగ నున్నది మన్మథకేళి గూడుకుందుము వినుమూ వేవేగరమ్మా.

సైరంధ్రి కందార్థము.

ఏరాకీచక వరకుమారా - యీరాపులేలమరుబారికినే - నోరువగా లేనిచటికి - రారానీమమతదీర - రాజకుమారా॥ రణరంగధీరరంజితహారా- నేరాము లెంచాక యీరీతి ననుజేరి - శూరత్వమణగినా సొగసు లెంచెద వారా॥ రా॥

కీచకుని కందార్థము.

నారీమణి నేటికినా - నేరమువిడనాడిసుఖము - నొందింపగబల్ మారుక్ బిలచెదవికనా - కోరికసఫలత్వమొందె॥ కువలాయనేత్రీ - వచ్చెద నేను కోరియీరాత్రి - సారసపాణినాసరసజేరియధర - సారామృతమునిచ్చి సఖియ నన్నేలుమా.

భీముడు స్త్రీవేషము ధరియించుట.

దరువు॥ భీముడుతాకామినిరూపమునూ- గైకొనెజూడగనూ ప॥ కోమలాంగులకెల్లనుమేల్ బంతిమిగులగ నతికాంతి॥ భీము॥ కదువడిగాతానడు గూలిడుచునూ - తడబడనడచుచునూ - పణతితోడగరడిజొచ్చుచునూ - ఖలునటుజూచుచునూ॥ భీము॥ తెలియజూచెగరడిగృహమందూ - కీచకు

నిముందూ - నిలచివెదకెనాలుగుదిశలందూ గనుగొనిమొనందూ॥ భీము॥ కురుమతి శ్రీహరినీమదినిలిపి - మరుగున సతినునిచి - సరగున నరుదెంచితినీ దెలిపీ - తామరులుకొలిపి॥ భీము॥

మాటలు॰ సరసిజాసన వెరువకుమని తన తెరువను మరుగుననుండ నియమించి కరచరణ బులుజరచుచు కీచకుని తనపూర్వభాగమందు గాంచి విరహసంతాపంబుచే నిన్నుమరలుకొంటిననుచు వినిపించి కురుమూర్తిగిరి వరాధీశ్వరుని దలచి.

కీచకుడు కామినితో అనుట॰

మాటలు॰ వనితాకులమణి వినుము నినుబొందవలెనని భ్రాంతిచేత అన్నోదకములు నిద్రయు వదలితి యితరసౌఖ్యములు మరచితి మన్మథుని శరములున్ను నన్ను బాధించుచున్నవి మన్నించి సురతక్రీడకు అనుకూలించవె యింతీ తీర్పవే నామనోభ్రాంతి.

కీచకునికి కామినికి వాదం.

దరువు॥ నారీవేగమె రావెరావెవయ్యారి - నే గనుదును దారి నారీ॥ ప॥ నారీమరునికతారికులుకుమితారీ - సారెసారెకును కోరి వేసారితి॥ నారీ॥

మాటలు. హే బాలా ఆలస్యమేలా పరియంకము మీదికి రమ్ము కౌగలిమ్ము యీజగమందు నన్ను మోహించని స్త్రీలులేరిందూ నీలవేణి చిగురాకుబోణి నా యింట గలిగిన మహదైశ్వర్యంబు నీదేగద బాలా తెలియరాద.

కామిని కీచకునితో అనుట

దరువు॥ ఓరి వచ్చితిరా నినుకోరి తెలుపుదు వినార॥ వోరీ॥ మేర మీరిననుకోరినందుకును - మారుబారికడతేర్చిపోదును॥ రో॥ ఘనమైన పురుషులు సోదరులునాకు - తెలిసిన నీకు అనుమాన ముంచబోకు - దినదినము నిను బోధాడగ - అనుకూలించెను గనుమిక సౌఖ్యమును- వో॥ సరిగా కీచకుని మాటలు వినుచు - మెల్లన నడుగిడుచూ త్వరగా పరియంకముపై కౌగిలిడుచు - వానిని గనుగొనుచు - కురుమతి శ్రీహరిని దలచుచునూ- వోరి॥

వ. ఆ సమయమున భీముడు కీచకుని కురులుబట్టి విదళించిన సింహ బలునకు భీతిజెంది కురులు విడువుమని కామినిని వేడుట.

దరువు॥ తరుణీమణి కురులువిడచి కరుణతో నన్బ్రోవవే - యెరుగక నేనాడినమాటలుమరువుసుమ్మి మతిలోనుంచకు॥ తరు॥ వినువిడునీపాద ములపై బడెద పణతిచూడవె - వడలువణకదొడగెనిపుడు - కడుదయతో విడువవె॥ తరు॥ మరిమరినీసరిబోరని వరబలిమికిమెచ్చితీ - శరణాగతనను గాచిన - కురుమతిశ్రీహరిమెచ్చును॥ తరుణీ॥



భీమునికి కీచకునికి వాదం.

భీమ-దరువు॥ కడువడివడముడిరానేసి - దుడుకడిచెద చూడూ నేడూ కుడియెడమల మడిమలతో నడచిన - విడుపించెటి వాడూ లేడూ॥

కీచ-దరువు॥ పడతియనుచు భ్రమపడితిగాని నీ - వడి నెరుగక పోతీ చెడితీ నిడుదలైన నీ యడుగులమీదను బడియెద కృపజూడూ॥ నేడు॥

భీమ-దరువు॥ కీచకాధమా నీ పీచ మడంచెద దాచుకొనె వెందూ యిందూ-నీచాత్మక నినుజూచి సహింపను వా దెరచిన దృంతూ నడంతూ॥

కీచ-దరువు॥ గంధర్వులసతి సుందరి యిదియని ముందు నేరనైతీ యీ రీతి-పొందుకున్న నా మందమతికి యేమందు మోసపోతిన రాతి॥

భీమ-దరువు॥ గదనిదెగను నీ హృదయ జనిత దుర్మదమది వదలింతు చ జింతూ - ముదితలనెంచుట మొదలగు పాపము వదలక నిను ముంచూ గాంచూ॥

కిచ-దరువు॥ నారిగాదు ముక్కమారిరా యిది నే తేరి చూడనైతినీ రాతి - మేరమీరినే కోరి పోరుటకు సారబలము తగ్గే ముగ్గే॥

భీమ-దరువు॥ శిరు లలరగ శుభకరమగు కురుమతి గిరివర మందిరునీ- హరినీ స్మరియించర నీవర హృదయంబున - దురితములును మానీ పూనీ॥

వ. ఆసమయంబున కీచకుడు తెగువజేసి భీముని వక్షస్థలమున బొడిచిన భీముండు నేత్రంబులు నెఱ్ఱజేసి దంతిఘర్షణంబుజేసి మదవారణంబుపై సింహంబు లంఘించునట్లువడి కీచకునిపైదుమికి యణచిపట్టి ముష్టిఘట్టణంబు లొనర్చుచు మోకాలితో బొడుచుచు లేవనెత్తి భూమికి నుతుకుచున్న కీచకుడు రౌద్రాకారుండై భీమునిపట్టు వదలించుకొని తిరుగా భీముని పాదంబు గురిగా జూచి పిడుగుబడు చందంబున బొడిచిన భీముడు మూర్ఛిల్లి పర్వతంబు రీతి ధరపై వ్రాలగా ద్రౌపది దుఃఖించుట.

ద్విపద.

హా మనోనాయకా హా హృదయేశ - హా మానధనయుత హా ప్రాణనాధ - నీముఖకాంతియు నీనేత్రయుగళి - నీమోవి సరసత నీయగుభుజము- నీబాహు యుగ్మంబు నీవిక్రమంబు-నీబలోన్నతియును నీధైర్యమూను - నీ యురస్థలమును నీకటిస్ఫురణ - నీ యిరుపదముల నిరవొంద జూచి- గీష్పతియైనను గీర్తింపలేడు - నీపేరు విన్నను నిక్కంబుగాను - భూపతులకు నెల్ల బుగులుబుట్టించు - యిట్టిసాహసునకు నేటులాపదాయె - ఘట్టిగా యీరీతి ఘటియించె నేడు - మారుతీ మీ తండ్రి మదిలోన దలచి - భూరిబలంబున బుద్ధి నూహించి - చటుల వేగంబున చపలుని బట్టి - నిటలాక్షు మదినిల్పి నిమిషంబులోన-సతతంబు కురుమూర్తి సదయుని దలచి- హాత మొనరింపుము ఆశ్చర్యముగనూ॥

దరువు॥ యేమోమాయాయటుదోచదాయా - స్వామీకృప లేక చావగనాయా॥ యే॥ లక్కయిల్ వెడలిబల్ గ్రక్కున నడువా - పెంపెక్క- హిడింబుని ద్రొక్కిచంపితివీ॥ యే॥ నుతబలోన్నతుడై యీక్షితిలో వెలయు బకుని - మృతినొందజేసిసమ్మతిగాంచుశూరుడ॥ యే॥ నాటిబలము యీనాటికేమాయె - మేటిశూరుడవయ్యు మేదినీబడుట కురుమతి శైలమందిరు డాగుహారినెంచి - దురితాత్ము కీచకు దునుమూ కిటులైతివి॥ యేమో॥


కీచకుడు.


భీముడు.

వ. ఆసమయంబున ద్రౌపది చాలసేపు దుఃఖించి కురుమతిగిరి నుండి గుండైన శ్రీకృష్ణపరబ్రహ్మమూర్తిని మదిలో ధ్యానించి వాయుదేవుని గొనియాడి తలుపు వాగగ జేసిన వాయువు భీముని హృదయంబునసోకగ భీముడు నిదురించినవాని తెరంగునలేచి కీచకునిజూచి మహా రౌద్రాకారుడై దంతంబులు పటపటకొరికి నేత్రంబుల నిప్పులు రాలుపగిది సింహనాదంబుజేసి కీచకుని నేలం బడద్రోసి వాని పాదములుబట్టి గిరగిర ద్రిప్పి గరడి గృహమునకు నుతికి కరచరణంబులుశిరస్సున్ను పొట్టలోబెట్టి వాని ముద్దగాజేసిన ద్రౌపది సంతోషించి వాని రుధిరంబు తిలకంబుగా నొష్ట చుక్క ధరించెను.

ద్రౌపదిదేవి భీముని కొనియాడుట.

దరువు॥ సమరారివిజయా భీమాబలోద్దామ॥ స॥ప॥ మమభయోపమిశమనరిపుకులదమనవిక్రమధురీణ॥ స॥ మునునినుగనుగొంటినీ। నామనవిచేకొనుమా యనియంటీని। వినియువిననటులుండినను బొమ్మని పరాఙ్ముఖుడై సపిమ్మట। మనసులో వెధదెచ్చినే నిన్ననినమాటలకును క్షమింపుము॥ స॥ దిగులుదీరెను నేటికీ వేమారునే బొగడెద ముమ్మాటికీ। సగమురాత్రి వేళగరడిలోమగువ రూపముదాల్చిపగతుని। తగపనంచిన నీదుశౌర్యము బొగడతరమా జగములోపల॥ స॥ పరిపాలన సేయుమూ మిక్కలి సత్కరుణాతోననుగావుమూ నిరతమూకురుమూర్తి శ్రీహరిచరణములు సేవించుచుండేటి। పరమ భాగవతోత్తమూ డన బరగితివి యూ ధరలోపల॥ సమ॥

వ. ఆ సమయంబున భీముడు ద్రౌపదిని అక్కడనే వుంచి తాను గు ప్తస్థలంబునకు జనినపిమ్మట ద్రౌపది అక్కడవున్న వారలకు జెప్పుట.

మాటలు. వరెతలవరి నాయకులార విచారించుకొనవలసినది యేమ నగా నీచకీచకుడు గంధర్వులచే మృతిజెందివున్నాడు దుండగీడు అంత తల వరులు కీచక కళేబరముజూచి దిగులుజెంది అతి త్వరగానే కీచకుని తమ్ము లతో దెలుపగా వారలు శోకాయత్తచిత్తులై ఉపకీచకుడు అతి వాచకుడు ప్రతిగర్జితుడు సింహకేతుడు ముఖభీకరుడు రక్తలోచనుడు అసమర్థుడు అతి భుజుడు అతిక్రోధనుడు మందకర్ణుడు మొదలైన రాక్షసులు మహారౌద్రా కారులై యస్త్రశస్త్రగదా భిండివాల తోమర పరిఘపట్టస సాధనంబులతో బయలుదేరి విరాటనగరంబు ప్రవేశించి తలవరులవల్ల అనబడిన స్థలంబు జేరి తమ అన్నయైన కీచకశవముజూచి చాలా దుఃఖితులై కళేబరముజూడ గా కరచరణంబులు పొట్టలోగని యాచిత్రవధకు విచిత్రులై అక్కడ నిలు చున్న సైరంధ్రినిజూచి దీనివలననే మాయన్నప్రాణంబులు పోయినవని పట్టి బంధించి అన్నశవముపై అంటగట్టవలెనని యోచించి అందులో కొంత రాక్షసులు విరటుని కడకేగి జరిగిన సమాచారంబు దెల్పుట.

దరువు॥ వినుమువిరాటభూపాలా - మేమువినగ చెప్పెదము మీ॥మో లామునిమాపుసైరంధ్రివనితకై గంధర్వజనులు కీచకునిదునిమి పోయినారు॥ వి॥ యెట్టిగంధర్వులోకానీ- గురుతుబట్టకుండగజంపెవానీ- పొట్టలోపలకాళ్లు బెట్టిచేతులుతల - యెట్టిమూటావలెగట్టిపోయినారు॥ వి॥ మేము లేకుండగా జూచి - వెనుకసాముగరడిలోపొంతగాచీ - కామాంధకారుడై గనుగొన కుండగా - తామొచ్చిఖండింపయేమి చోద్యమయ్యె॥ వి॥ వారిసతినీదోరుక బట్టి చచ్చినవానిపై నీనంటగట్టి - గొనిపోవగనువారుజనియడ్డగించినను అనుమానింపక- మేముహతముజేసెదాము॥ వి॥ సెలవివ్వదగుజాగులేలా- యింతపలుమారునూదెలుపనేలావలనొప్పుకురుమూర్తినిలయుడౌహరికరుణ గలుగు దొరవనినీకు దెలుపవచ్చినాము॥ వినుము॥

వ. ఆ సమయంబున విరాటునకు దెలియవచ్చి కీచకుని కళేబరంబు పై బడి వుపకీచకులు శోకించుట.

దరువు॥ కీచకాహాహావో కీచకా॥ ప॥ నీచభామినికై చావుసిద్ధించె - నీచావుయింతపరాచకమైతోచె॥ కీచ॥ యాచందమాటకూడోచనిదాయె

నీచాపునకుయిదిగాచుకున్నదియో॥ కీచ॥ రాచకార్యమెటులాదోచకున్న దియో - నీచూపుదగిలీన యేచానవిడువాపు॥ కీచ॥ నీచిన్నతమ్ముల బ్రోచె వారెవ్వారు - నీచుట్టములువచ్చి జూచిపోదురుగా॥

వ. అట్టిసమయమందు వుపకీచకులు ద్రౌపదీదేవిని దొరుకబట్టి రెండుకరంబులు వెనుకకు విరచికట్టి అన్నశవముపయి నంటగట్టి తమపురికి నెత్తుకొనిపోవు సమయంబున ద్రౌపది దుఃఖించుట.

ద్వి ప ద.

శ్రీరమానాథయాశ్రితపారిజాత - భూరిగుణాన్వితపృథులవిఖ్యాత - వాసుదేవముకుందవరదసానంద - కేశవ మాధవా కృష్ణ గోవింద - సామజాధిపపోషసుగుణవిశేష - నామొరాలకింపుము నన్నురక్షింపు - ఉపకీచకులుగూడివచ్చియీవేళ - చపలమనస్కులై చేతాళ్లుగట్టి - గొనిపోవుచున్నారు కుటిలరాక్షసులు - ననగనుగంధర్వనాతినినన్ను - వలతులై నాకునెవ్వరులేనిచోట - పొలతిననునుగొనిపోవుచున్నారు - వరపురజనులార పుణ్యాత్ములార - సురసిద్ధులార కిన్నరయక్షులార - నరవరోత్తములార నరపతులార - ఘనులారయీసభా జనులారమీరు - ననువిడిపించుట న్యాయంబు మీకు - నాచెరవిడిపించి నన్నురక్షింప - మీచేతనౌనని దోచుచో మంచి - సమయంబుసుమ్మీ వోసజ్జనులారా॥

దర్వు॥ శోకవరాళి॥ యెందున్నవారుమీరూ - మొరవినదగూగంధర్వపతులేవురూ - యిందుప్రేతబంధులందారు గుమిగూడి - యొందుబోనివ్వాక బన్ధించియున్నారు॥ యెం॥ కనికారమింతలేక - విరచికట్టుకొనిపోవుచున్నారిక - మనసునమీకభిమాన ముండెనేని - దనుజూలతెగటార్చినను విడిపించరే॥ యెం॥ నాచెరవిడుపించుడి - యీసభకెల్ల నేజేతుమనఃపొక్కటికాచిరక్షించేటిఘనులానందరిని - శ్రీచక్రధరుడింక సిరులిచ్చిరక్షించు॥ యెం॥ దరిదాపునేనెరుగానైతీ - చెరవిడిపించెపురుషూలగననైతినీ - పరమభక్తుల బ్రోచుబిరుదుగల్గినట్టి - కురుమూర్తి హరికృప యెటులౌనోకాని॥ యెం॥

క॥ అంతటభీముడు పడిజని। కాంతనుగొనిపోవుచున్న కలుషాత్ములన్। పంతమునజంపి పిదపన్। కాంతను విడిపించెనొక్క ఘడియన్ జనియున్॥

మంగళ హారతి.

మంగళహారతులివ్వరే - మదనసుందరాంగునకూ - మంగళ ప్రదుండైనగోపాంగానాజనాలోలునకూ॥ మం॥ రాధారుక్మిణి సహితుడౌ శ్రీరాజీవదళనేత్రునకూ॥ మం॥ సాధుజనులాహృదయా కమలసదనుడౌ సర్వాత్మునకూ॥ మం॥ తాపసాళిసంరక్షునకు దైవతాధ్యక్షునకూ - పాపారహితులైన పంచపాండవపక్షునకూ॥ మం॥ కాంచనాంచితాచేలునకు కంసామదవిఘాలునకూ - సుచితంబుదొలగించెసద్గుణాసంశీలునకూ॥ మం॥ భాసురాకురుమూర్తి శైలనివాసుడౌ శ్రీనివాసునకూ - భూసురార్చిత రామదాసపరిపాలూనకూ॥ మం॥

క॥ వ్రాలాశబ్ధలు తప్పులు। చాలాగల వేనుశబ్దసంగతు లెరుగక
గేలిక బెట్టక తిట్టక। పోలంగాదిద్దరయ్య బుధవరులారా॥

భీమసేనవిలాసం - యక్షగానము,

సంపూర్ణము.

అమెరికన్ డైమండు ముద్రాక్షరశాల, చెన్నపురి, (24-11-36, 2000.)